ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జనవరి 2, 2026 | సంపుటి - 22 | సంచిక 101 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ప్రగతి సారథికి నవ శుభాకాంక్షలు



### సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 1(నినాదం):**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, కొత్త ఏడాదిలో ప్రజా పాలనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని సంకల్పించారు. మంత్రి వెంట ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# జీఓ 252 సవరించాలి

## మంత్రులు పొంగులేటి, పొన్నంకు TUWJ వినతి

- త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- మాజీ మంత్రి హరీష్ రావు, బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి, మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రమణను కలిసిన TUWJ బృందం

**హైదరాబాద, జనవరి1 (నినాదం):**
జర్నలిస్టులను విభజించి పాలించాలానే ఆలోచనతో, అక్రెడిటేషన్స్ లో కోత పెడుతూ తీసుకు వచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని TUWJ ప్రతినిధులు కలిసి వినతి పత్రం సమర్పించారు. గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన నేతలతో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే కొత్త జీ.ఓ పై అన్ని జర్నలిస్టు సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి.యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్. కోశాధికారి బాపు రావు, దెయ్యాల అశోక్ లు ఉన్నారు.

### మంత్రి పొన్నంకు విజ్ఞప్తి..

జీ.ఓ 252 ను సవరించాలని కోరుతూ, అసెంబ్లీలో చర్చించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు TUWJ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. గురువారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రవాణా, బీ.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చి, జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.





### జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యపై
## అసెంబ్లీలో ప్రశ్నిస్తాం

- జీవో 252 సవరణకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తాం..
- జర్నలిస్టులను విడదీసే రెండు కార్డుల విధానం సరికాదు
- మాజీ మంత్రి హరీష్ రావు

2

### డెస్క్, బ్యూరో జర్నలిస్టులంటూ
## విభజన సరికాదు

- రెండు కార్డుల వల్ల జర్నలిస్టుల మధ్య చిచ్చు పెడుతున్నారు
- జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం..
- బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి

## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

- భారీగా సాగిన మద్యం అమ్మకాలు
- డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

6



**హైదరాబాద్,జనవరి1(నినాదం):**
రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి.

## చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు

2

### పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు

**హైదరాబాద,జనవరి1(నినాదం):**
ఏపీ, తెలంగాణా రాష్టాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగి పోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు.



## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం



5

- అమరజీవి జలధారలు కార్యక్రమంతో నీటి సంరక్షణ
- గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'
- డిప్యూటీ సిఎం కార్యాలయం ప్రకటన విడుదల

# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

## ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు అసెంబ్లీలో చర్చకు రావాలి

## బీఆర్ఎస్ హయాంలో నీటి వాటాలు వదులుకున్నారు

## వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ



- కెసిఆర్, హరీష్ సంతకాలు బయటపెడతా
- కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారు
- తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు
- 'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- మీడియాతో సిఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి

2

## రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

### 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్

**జయపుర,జనవరి1(నినాదం):**
రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ఎలోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

2



2

## న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

### స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి

## కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

- చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా
- కెసిఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం

5

## నేటినుంచి జిల్లాల వారిగా పాస్ పుస్తకాల అందజేత

- ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడి

## అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

- నదీ జలాలపై కనీస అవగాహన లేని సీఎం రేవంత్ మాకు ఉపన్యాసాలు ఇస్తారా..?
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

2

**హైదరాబాద్, నినాదం:**
నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా అన్నారు.



## నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

### ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య

5

# అక్రిడిటేషన్ సమస్యపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం





### - మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద, జనవరి1 (నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ TUWJ ప్రతినిధులు ఈరోజు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారిని హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు హరీష్ రావు గారి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. గతంలో ఉన్న జీవో 239 ప్రకారం సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులు లభించేవని, కానీ నూతన జీవో 252 వల్ల దాదాపు 13 వేల మంది జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ముఖ్యంగా డెస్క్, బ్యూరో జర్నలిస్టులంటూ విభజించి, రెండు కార్డుల విధానాన్ని తీసుకురావడం వల్ల జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు గీసినట్లవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మాజీమంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాను గౌరవించాల్సింది పోయి వారిని అణచివేసేలా కొత్త నిబంధనలు తేవడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్టులకు వేరు రిపోర్టర్లకు వేరు అంటూ రెండు కార్డుల విధానం తీసుకురావడం జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టడమే. వార్తను ప్రజల వరకు చేర్చడంలో డెస్క్ జర్నలిస్టుల పాత్ర కూడా కీలకం. అలాంటి వారికి అక్రిడిటేషన్ ఇవ్వకుండా కేవలం గుర్తింపు కార్డు ఇచ్చి చేతులు దులుపుకోవాలనుకోవడం వారిని కించపరచడమే. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇచ్చి గౌరవించుకున్నాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంఖ్యను 13 వేలకు కుదించాలని చూడటం అంటే.. దాదాపు 10 వేల మంది జర్నలిస్టులకు అన్యాయం చేయడమే. జర్నలిస్టుల సంఖ్యను తగ్గించి ప్రభుత్వం ఏం సాధించాలనుకుంటోంది. కొత్త జీవో వల్ల జర్నలిస్టులు హెల్త్ కార్డులు, బస్ పాస్ సౌకర్యాలను కోల్పోయే ప్రమాదం ఉంది. జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల, వారి ప్రయాణ సౌకర్యాల పట్ల ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం శోచనీయం. గతంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా కల్పించి, ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లించేది. కానీ ఇప్పుడు ఆ ప్రీమియం చెల్లించడంలో కూడా ప్రభుత్వం అలసత్వం వహిస్తూ అన్యాయం చేస్తుంది. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది. అందుకే కేసీఆర్ జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా జర్నలిస్టులకు ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబాలకు అండగా నిలిచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. జర్నలిస్టులకు అన్యాయం చేసే ఈ జీవోపై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని కచ్చితంగా ప్రశ్నిస్తానని హరీష్ రావు గారు యూనియన్ నాయకులకు హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, జీవో 252 సవరణ కోసం TUWJ చేస్తున్న పోరాటానికి తన పూర్తి మద్దతు ఉంటుందని, ప్రభుత్వానికి తగు సూచనలు చేసి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు. హరీష్ రావు గారిని కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి.యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## డెస్క్, బ్యూరో జర్నలిస్టులంటూ విభజన సరికాదు

**బి జెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 252ను వెంటనే సవరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ TUWJ ప్రతినిధులు ఈరోజు భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారిని హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మహేశ్వర్ రెడ్డి దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. గతంలో ఉన్న జీవో 239 ప్రకారం సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులు లభించేవని, కానీ నూతన జీవో 252 వల్ల దాదాపు 13 వేల మంది జర్నలిస్టులు కార్డులు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ముఖ్యంగా డెస్క్, బ్యూరో జర్నలిస్టులంటూ విభజించి, రెండు కార్డుల విధానాన్ని తీసుకురావడం వల్ల జర్నలిస్టుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ఈ విషయమై అసెంబ్లీలో చర్చిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి.యోగనంద్, తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ తదితరులు ఉన్నారు.

### మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రమణను కలిసి వినతి

అక్రెడిటేషన్స్ లో కోత పెడుతూ తీసుకు వచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని కోరుతూ, మండలిలో చర్చించాలని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎల్ రమణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గురువారం నాడు ఎం ఎల్ ఏ క్వార్టర్స్ లో రవాణా, నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి.యోగనంద్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహీర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2`3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

## న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

**న్యూఢిల్లీ, నినాదం:**

నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిరచాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడిరచాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు`జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

## అసెంబ్లీలో మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వ్టటెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.

## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల

**స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి**

హైదరాబాద్ :

కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడిరగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

## మనీలాండరింగ్ కేసులో ఇడి దాడులు

**అండర్ అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ ఇంట్లో సోదాలు**

**భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత**

న్యూఢిల్లీ :

మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్నప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇందర్జీత్ ప్రైవేట్ ꣳనాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భం గా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్,అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15 కి పైగా ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## ముంబైలో భారీగా బంగారం స్వాధీనం

**ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కేజీల బంగారం పట్టివేత**

ముంబై, :

నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

## వినూత్నంగా సిపి న్యూ ఇయర్ వేడుకలు

**వృద్ధాశ్రమంలో వృద్ధులకు పరామర్శ**

**నటి పావలా శ్యామలకు ఆత్మీయ పలకరింపు**

హైదరాబాద్ :

నూతన సంవత్సర వేడుకలను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వినూత్నంగా జరుపుకొన్నారు. ఓ వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను పరామర్శించారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. నూతన సంవత్సర వేడుకలంటే కేవలం సంబరాలు, హంగులే కాదు.. ఆత్మీయతను పంచుకోవడం, బాధ్యతను గుర్తుచేసుకోవడం. ఇదే సంకల్పంతో ఈ ఏడాది తొలి రోజును నిరాడంబరంగా, సేవా దృక్పథంతో ప్రారంభించాను. సహచర పోలీసు అధికారులతో కలిసి కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించడం, అక్కడి 48 మంది పెద్దల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆనందాన్ని కలిగించింది. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామల గారిని పరామర్శించాను. కష్టకాలంలో ఉన్న ఆమెను ఆదుకుని, ఈ హెల్త్‌కేర్ సెంటర్‌లో చేర్పించిన తిరుమలగిరి ఏసీపీ రమేష్ చొరవ అభినందనీయం అని ప్రశంసించారు. గత 18 ఏళ్లుగా వేల మందికి ఉచిత వైద్యం, ఆశ్రయం కల్పిస్తున్న డాక్టర్ రామకృష్ణ సేవ స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా నాదొకటే విన్నపం.. వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి. మనల్ని కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రుల రుణం ఎంత సేవ చేసినా తీరనిది. ఆధునిక జీవనశైలి, ఒత్తిళ్ల సాకుతో వారిని వృద్ధాశ్రమాలకు పరిమితం చేయవద్దు. చరమాంకంలో వారికి కావాల్సింది ఆస్తులు కాదు.. పిల్లల ఆప్యాయత, నాలుగు తీపి మాటలు మాత్రమే. తల్లిదండ్రులను భారంగా కాకుండా.. బాధ్యతగా, దైవంగా భావిద్దాం. వారి సేవలోనే నిజమైన ఆనందాన్ని వెతుక్కుందాం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.

## కొత్త సంవత్సరం రోజే అబద్ధాలతో షురూ

**హరీష్, కెటిఆర్‌పై ఎంపి చామల మండిపాటు**

హైదరాబాద్ : నూతన సంవత్సరం తొలి రోజునే కేటీఆర్ గోబెల్స్ ప్రచారాన్ని మొదలు పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఓవైపు హరీష్ రావు.. మరోవైపు కేటీఆర్ కలిసి కాంగ్రెస ప్రభుత్వం, ప్రజా పాలనపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు.. కృష్ణా, గోదావరి నదీ జలాలు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని.. కేటీఆర్ వచ్చి రైతులకు యూరియా సరఫరాపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై వాస్తవాలు మాట్లాడాలని.. తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు భూస్థాపితం చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని 8 సీట్లలో గెలిపించి గుండు సున్నా తెచ్చుకుందని ఎద్దేవా చేశారు ఎంపీ చామల.

## గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

**ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్**

**కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం**


హైదరాబాద్:

హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

## రాజకీయ మనుగడ కోసం జలవివాదం

**హైదరాబాద్,జనవరి1(నినాదం):**

పాలమూరు సహా అనేక విషయాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు.నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తల వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం సృష్టించి.. తద్వారా లబ్ది పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్దాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటిమెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు' అని సీఎం విమర్శించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమిషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమిషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.



MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ "(యాక్ట్), 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("ఎంఏహెచ్ఓఎఫ్ఐఎల్") వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు "(యాక్ట్)లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే వాటి సంబంధిత ఆస్తుల కొరకు దిగువ తెలిపిన విధంగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ & రావలసిన బకాయి మొత్తం | అసలైన స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | భూక్యా మంజుల & భూక్యా జీవన్/MHL01110029553 & NVAP0111029552/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్: 503307, నిజామాబాద్, పి.ఓ. సికింద్రాపూర్ బిట్, భీంగల్ మం॥, గ్రామపంచాయతీ దగ్గర, సికింద్రాపూర్, పెద్దమ్మకాడి తాండ మొత్తం ప్లాట్ ఏరియా 240.15 చ॥గజాలు, ఇంటి నెం. 3-7 యావదాస్తి. | 11-02-2025 & రూ. 3,35,478/- | 26-12-2025 |
| 2 | సుంకు శివ, సుంకు రోజ & మేకల సుమన్/ NLAP0111017432 & NVAP0111017431/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్: 503185, నిజామాబాద్, పి.ఓ. రాకాసిపేట, బోధన్ మం॥, రాకాసిపేట గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద మొత్తం భూమి ఏరియా 100 చ॥గజాలు లేదా 900 చ॥అ॥లు & ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియా 235.75 మరియు ఎసిసి షీట్స్ 60.00 చ॥అ॥ల విస్తీర్ణముతో ఉన్న ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 1 1 1053 యావదాస్తి. | 20-02-2025 & రూ. 2,80,706/- | 26-12-2025 |

తేది: 02-జనవరి-2026
ప్రదేశం: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**WARANGAL - SVN ROAD**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **02.04.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground floor, Building No.15-4-286,287, 288,289, SVN Road, Near Kakatiya Talkies, Warangal, Warangal District, Telangana State, Pin – 506002.
Phone No - 08702421174, 09188904313, 09567188040.
Email id : mgsvn2240@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

## బొజ్జగూడెం తండా గ్రామ సర్పంచ్‌కు ఘన సన్మానం..

**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా గ్రామ సర్పంచ్ గుగులోత్ నీలాబాయి శ్రీనివాస్ కు హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కు పూలమాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ హమాలి యూనియన్ నాయకుడిగా అనేక సమస్యలపై పోరాడారని, వారు గుర్తు చేశారు. తప్పనిసరిగా వారి సతీమణి నీలాబాయి ఆధ్వర్యంలో గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదిన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

మొదటి వేలం తేదీ : 10.01.2026,01:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్.నెం.4 ఆర్.టి.సి కాలనీ ఎస్.హెచ్-49, హయద్రాబాదు (హయత్ నగర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అబ్దుల్లపుర్మేట్(4736)- MHL- 5618, హయత్ నగర్(2425)- MHL- 8266, MPL- 109, | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-LB నగర్(1245)- MHL- 4433,

మొదటి వేలం తేదీ : 10.01.2026,03:00PM, వేలం చిరునామా : బీఎస్ఆర్ లక్ష్మి కాంప్లెక్స్, నియర్ పోచమ్మ టెంపుల్, లింగోజుగూడ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. (సరూర్నగర్ తాలుక్). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-చంపాపేట్(0820)- MML- 2207, హైదరాబాద్-గడ్డిఅన్నారం(3101)- MSL- 21232, హైదరాబాద్-సరూర్నగర్(1468)- MSL- 28238, 31841,

మొదటి వేలం తేదీ : 12.01.2026,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #5-4-6/1 1వ అంతస్థు, పద్మావతి హౌస్, జె.ఎస్. రోడ్డు (నాంపల్లి తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-గోషామహల్(3167)- GDL- 3, హైదరాబాద్-ఉస్మాంగుంజ్(1576)- MAL- 4506, MLM- 1164,

మొదటి వేలం తేదీ : 10.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 16-2-677/2 ఫస్ట్ ఫ్లోర్ 105 తిరుమల టవర్స్ జడ్జెస్ కాలనీ (అంబర్ పేట తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-అంబర్పేట్-ఆజాద్ నగర్(2934)- MAL- 7040, MHL- 3712,

మొదటి వేలం తేదీ : 31.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.19-1-874/1/1/1/A/1 1వ అంతస్తు అన్వర్ ప్లాజా (బహదూర్ పురా తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-బహదూర్ పుర(1556)- MSL- 20685, MHL- 5677,

మొదటి వేలం తేదీ : 16.01.2026,10:00AM, వేలం చిరునామా : హోం నెంబరు: 23-6-898, గ్రౌండ్ ఫ్లోర్, సమీప సుధా సినీపోలిస్, లాల్దర్వాజా, షాలీ-అలీ-బండా, హైద్రాబాద్, తెలంగాణ-500065. (చార్మినార్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- షాలిబండ(0926)- HDL- 167, MHS- 18,

మొదటి వేలం తేదీ : 29.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు సర్వే నెం.199 కానుకుల ఎల్లారెడ్డి కాంప్లెక్స్ అక్బర్ రోడ్ డైమండ్ పాయింట్ (తిరుమల్ గిరి తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-చందా నగర్(0431)- MSL- 71112, | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-డైమండ్ పాయింట్(1054)- MAL- 5148, MSL- 21866, HVR- 259, ఓల్డ్ బోయిన్ పల్లి(4848)- MAL- 420, MSL- 3180, సికింద్రాబాద్ - బోవెన్‌పల్లి - మార్కెట్ యార్డ్(3082)- MDL- 501, | 2వ వేలం తేదీ : 05.02.2026,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ - రుక్మిణిపురి కాలనీ బ్రాంచ్ ప్లాట్ నెం. 14/ఎ, ఫస్ట్ ఫ్లోర్, సురభి కాంప్లెక్స్, ఫుడ్ వరల్డ్ ఎదురుగా, రుక్మిణిపురి కాలనీ, ఎ.ఎస్. రావు నగర్ 500062 (మేడ్చల్-మల్కాజిగిరి). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్ - బాలానగర్ 1(0250)- MSL- 111032, MLM- 3523, హైదరాబాద్ - బాలానగర్ 11(1802)- MLM- 768, కేపీహెచ్ ఫేజ్ -౯ కూకట్పల్లి(5232)- MSL- 3866,

మొదటి వేలం తేదీ : 21.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-3-166/2/1,1వ అంతస్థు, ధార్ మాన్షన్, గోకుల్ థియేటర్ దగ్గర, ఎర్రగడ్డ, హైద్-500018 (బాలానగర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-కళ్యాణ్ నగర్(1081)- MSL- 47171,

మొదటి వేలం తేదీ : 27.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్లాట్ నెంబరు 50, బ్లాక్-B సై నెంబరు 44/P, 1వ అంతస్థు, గుత్తాల బేగంపేట, కావూరి హిల్స్, మెయిన్ రోడ్డు, మాదాపూర్, మాదాపూర్ పి.ఎస్., హైద్రాబాదు జిల్లా, పై- 500033 తెలంగాణ రాష్ట్రం. (షేక్ పేట తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-మాదాపూర్(1174)- MSL- 44882,

మొదటి వేలం తేదీ : 17.01.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 9-1-29/5 నుండి 10/1 ఫస్ట్ ఫ్లోర్ జి.ఎస్.ఆర్ కాంప్లెక్స్/ఫోన్ నెంబరు 04023510679 (గోల్కొండ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-తోలి చౌకి(1119)- MSL- 48206, హైదరాబాద్-లంగర్ హౌస్(1372)- MSL- 40334,

మొదటి వేలం తేదీ : 13.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-1-215/P/2 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాలకంపేట (అమీర్ పేట తాలూకా) ఎదురుగా. | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-బల్కంపేట్(1655)- MSL- 30815,

మొదటి వేలం తేదీ : 30.01.2026,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డ్ నెం.6-2-19/5 మొదటి అంతస్థు, రైతు బజార్ మెయిన్ రావుడ్ సంగారెడ్డి ఎదురుగా, మెదక్ డిస్ (సంగారెడ్డి తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.2, NH9. 1వ అంతస్థు, Adj. పోలీస్ స్టేషన్ కు, పోతిరెడ్డిపల్లి "ఎక్స్" రోడ్డు, సంగారెడ్డి (సంగారెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-రామచంద్రాపురం(2906)- MSL- 14921, 16925, పటాన్చెరు(1314)- MHL- 3454,

మొదటి వేలం తేదీ : 17.01.2026,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 8 5 11, మైలార్దేవపల్లి (రాజేంద్రనగర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదర్ షాకోట్-సన్ సిటీ(2457)- MSL- 53468, MHL- 5855, 8817, 11446, హైదరాబాద్-మెహదీపట్నం-మారుతీ నగర్(3243)- MSL- 15388, 15964, హైదరాబాద్-అత్తాపూర్(2034)- MSL- 37317,

మొదటి వేలం తేదీ : 13.01.2026,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 8-2-248/1/7/4, పంజాగుట్టా సర్కిల్, రోడ్డు నెం.1- బంజారాహిల్స్ (ఖైరాతాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- యూసుఫ్గూడ-వెంగల్ రావు నగర్(4995)- MHS- 30,

మొదటి వేలం తేదీ : 20.01.2026,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 5-12-3 1వ అంతస్థు, మోర్ సూపర్ మార్కెట్ పైన, మంగపురం కాలనీ, మౌలా-అలీ, 500040 (మేడ్చల్ మల్కాజిగిరి తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సికింద్రాబాద్-లాలాపేట్(3440)- MSL- 21298, | 2వ వేలం తేదీ : 05.02.2026,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ - రుక్మిణిపురి కాలనీ బ్రాంచ్ ప్లాట్ నెం. 14/ఎ, ఫస్ట్ ఫ్లోర్, సురభి కాంప్లెక్స్, ఫుడ్ వరల్డ్ ఎదురుగా, రుక్మిణిపురి కాలనీ, ఎ.ఎస్. రావు నగర్ 500062 (మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-మల్కాజ్గిరి-ఈస్ట్ ఆనంద్ బాగ్(3444)- MSL- 11470, హైదరాబాద్-మల్కాజ్గిరి-గీత నగర్(2790)- MSL- 20082, మేడ్చల్(3114)- MSL- 11402,

మొదటి వేలం తేదీ : 16.01.2026,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, షాప్ నెంబరు 106 & 107 నవకేతన్ బిల్డింగ్ ఎదురుగా క్లాక్ టవర్ (సికింద్రాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సికింద్రాబాద్(0077)- MSL- 64080, సికింద్రాబాద్-త్రిముల్గేర్రీ(1932)- MAL- 3659,

మొదటి వేలం తేదీ : 31.01.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 11-2-410 ఫస్ట్ ఫ్లోర్ ఎదురుగా ఎమ్ సిహెచ్ కాంప్లెక్స్ చిలకలగూడ (చిల్కల్గూడ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 11-2-410 ఫస్ట్ ఫ్లోర్ ఎదురుగా ఎమ్ సిహెచ్ కాంప్లెక్స్ చిలకలగూడ (చిల్కల్గూడ తాలూకా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సికింద్రాబాద్-చిలకలగూడ(1416)- MSL- 34942,

మొదటి వేలం తేదీ : 29.01.2026,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సర్వే నెంబరు- 217 & 218, ఇండియన్ బ్యాంక్ ఎదురుగా (కుత్బుల్లా పూర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- సుచిత్ర(2082)- MSL- 27908, HDL- 259,

మొదటి వేలం తేదీ : 23.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.8-292 & 293, మెయిన్ రోడ్డు (NH-9) చిట్యల్, నల్గొండ జిల్లా (చిట్యాల తాలూకా). | 2వ వేలం తేదీ : 06.02.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- చిట్యాల్(3935)- MSL- 21319,

మొదటి వేలం తేదీ : 24.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ ల్ట్,దేవరకొండ బ్రాంచ్,విష్ణు కాంప్లెక్స్,మెయిన్ రోడ్ దేవరకొండ (దేవరకొండ తాలుక్). | 2వ వేలం తేదీ : 06.02.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- దేవరకొండ(3750)- MPL- 2019,

మొదటి వేలం తేదీ : 03.02.2026,09:30AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Hno 4-379&4-380, సాగర్ రోడ్డు (హాలియా తాలూకా). | 2వ వేలం తేదీ : 06.02.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హాలియా(4449)- MSL- 22924,

మొదటి వేలం తేదీ : 13.01.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 12-2-835/1/B/2 Afm ప్లాజా 1వ అంతస్థు, ఆసిఫ్ నగర్ రోడ్డు (ఆసిఫ్ నగర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞాన కాలనీ సరూర్ నగర్ మండలం 500074 (హైద్రాబాదు అర్బన్ డిస్ట్రిక్ట్). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హైదరాబాద్-మెహదీపట్నం(0331)- MAL- 10012, MSL- 66807, హైదరాబాద్-రేతిబౌలి(3111)- MSL- 15385, SRS- 256, 257,

మొదటి వేలం తేదీ : 03.02.2026,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ ల్ట్,హెచ్-నో5-6నాగార్జున సాగర్ రోడ్ దేవరకొండ (మండల్), నల్గొండ డిస్ట్రిక్ట్ (కొండమల్లపల్లి తాలుక్). | 2వ వేలం తేదీ : 06.02.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కొండమల్లపల్లె(4175)- MAL- 19689,

మొదటి వేలం తేదీ : 02.02.2026,03:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం-1-27 NH-7 బెంగళూరు హైవే (కొత్తూరు తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కొత్తూరు(3757)- MSL- 22974,

మొదటి వేలం తేదీ : 28.01.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం. 3, 4 & 5 (యాచారం తాలూకా). | 2వ వేలం తేదీ : 06.02.2026,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- మాల్ (3442)- MHL- 8096,

మొదటి వేలం తేదీ : 22.01.2026,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ H.No.19-87/1 బ్లాక్ నెం.1,1వ అంతస్థు, వెంకటేశ్వర కాలనీ, Ph.No.08548-250145 (షాద్ నగర్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- షాద్‌నగర్(1037)- MSL- 69860, షాద్‌నగర్ - కరీం కాలనీ(3451)- MSL- 35879, 37968, | 2వ వేలం తేదీ : 05.02.2026,01:00PM, వేలం చిరునామా : (రంగారెడ్డి జిల్లా). తక్కువ నాణ్యత/లో టచ్/తగినంత బరువు మినహాయింపు ఖాతాల వివరాలు- షాద్ నగర్-షాబాద్(5345)- MSL- 987,

మొదటి వేలం తేదీ : 28.01.2026,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,# 4-105/12 సాగర్ హైవే ఎస్.బి.ఐ బ్యాంక్, తుర్కాయంజల్ (అబ్దుల్లాపూర్మెట్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.02.2026,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- తుర్కయంజాల్(3992)- MSL- 27447,

గమనిక:- వేలం వేసే తేదీ (10.01.2026) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : హైదరాబాద్
Date : 02.01.2026

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

## సీఎం రేవంత్ రెడ్డికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం, జనవరి 1 (నినాదం):** నూతన సంవత్సరం (2026) పురస్కరించు కుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని పేర్కొన్నారు.మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు..

## ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలి

### తల్లోజు ఆచారి



**మహేశ్వరం, జనవరి1(నినాదం) :** నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు ఆమనగల్లు కేంద్రంగా ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారునియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు ఆమనగల్లు కేంద్రంగా ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేసి, అదే సమయంలో ఆమనగల్లును మహేశ్వరం డీసీపీ కార్యాలయంగా గుర్తించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి, ఆమనగల్లులో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాద్నగర్ డీసీపీ కేంద్రంగా ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కేశంపేట మండలాలను, అలాగే మహేశ్వరం డీసీపీ కేంద్రంగా కడ్తాల్ ను కలపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని తెలిపారు. కావున ప్రజల సౌకర్యార్థం ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాలతో ఆమనగల్లును ఏసీపీ కార్యాలయ కేంద్రంగా ఏర్పాటు చేసి, అదే సమయంలో మహేశ్వరం డీసీపీ కార్యాలయంగా కూడా గుర్తించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి

**జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్ లో రాత్రి 17 మంది కలిసి వేడుకలు జరుపుకోగా**
**మద్యం తాగి బిర్యాని తిని 17 మంది అస్వస్థత**
**వీరిలో పాండు (53)మృతి**
**అపస్మారక స్థితిలో ఉన్న వారిని సూరారం లోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రిలో అందిస్తున్న చికిత్స.**
**కేసు నమోదు చేసుకొని పాండు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించిన పోలీసులు.**
**బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్నిచ్చిన కొలను హనుమంత రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్**





**కుత్బుల్లాపూర్, జనవరి 1 (నినాదం):** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ భవానినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం రాత్రి 2025 సంవత్సరం చివరి రోజు అయినందున పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసుకున్న వేడుకలో అపశృతి నెలకొన్నది. వేడుకల్లో పాల్గొన్న 17 మంది అస్వస్థతకు గురి అయినారు. వేడుకల్లో భాగంగా అసోసియేషన్ సభ్యులు స్వయంగా తయారు చేసుకున్న బిర్యాని తిని మద్యం సేవించి 17 మంది అస్వస్థతకు గురికాగా వీరిలో పాండు (53) మృతి చెందాడు.అపస్మారక స్థితిలో ఉన్న 15 మంది ని చికిత్స నిమిత్తం సూరారం లోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన పాండు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డిలు స్థానిక పార్టీ నేతలతో కలిసి మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి చేరుకొని సంఘటన పరిస్థితులను తెలుసుకున్నారు. బాధితులను పరామర్శించి కుటుంబ సభ్యులులకు మనోధైర్యాని కల్పించారు. సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో సోమ్మాన్నగారి శ్రీధర్ రెడ్డి, సిద్దనోల సంజీవరెడ్డి,గఫార్, రహీం, చందు, రాంచందర్, అమీర్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం వాయిల సింగారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంటూ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు గురువారం కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ కు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో మేళ్లచెర్వు గురవయ్య,దాసరి వీరబాబు,బొర్రా యశ్వంత్,గొడుగు గోపి,గుడపురి కృష?,గరిడేపల్లి రామారావు,బుర్ర బాబు,చింత రాములు,కలకొండ బిక్షం,కంటూ శ్రీను,కంటూ గోపి,గుడపురి అశోక్,శీలం ఆంజనేయులు,లింగనబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిధిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**చింతపల్లి, జనవరి 1(నినాదం) :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయి సన్నిధి లో నూతన సంవత్సర వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో ఘనంగా అభిషేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం నుంచి అశేష భక్త జనం మధ్య స్వామి వారిని పూల పల్లకి లో ఊరేగింపుగా సాయి సన్నిధి కి ఎంతో భక్తి శ్రద్ధలతో తీసుకుని వచ్చారు. ఆలయ ప్రాంగణం లో హెూమాలను ఘనంగా నిర్వహించారు. సాయి శ్రీనివాస్ ప్రవచనం, నళిని భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకుంది. ప్రధానంగా సినీ నటి, యాంకర్, జానపద కళాకారిణి, పాడిన భక్తి గేయాలకు భక్తులు తన్మయత్వం పొందారు. ఈ వేడుకల్లో సుమారు యాభై వేల మంది భక్తులు పాలగొనగా 500 మంది వాలంటీర్లు సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష?య్య, గోశాల నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి, జల్ల జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డిప్యూటీ మేయర్ దంపతులు



**హైదరాబాద్, జనవరి1(నినాదం) :** జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి దంపతులు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం టలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నగర అభివృద్ధి, కార్మిక సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రితో స్వల్పంగా చర్చించినట్లు వారు తెలిపారు.

## ప్రజలకు జవాబుదారీతనంతో పని చేయాలి

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**
**జిల్లా పోలీస్ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించడమే పోలీస్ విధి అని, సీనియర్ అధికారులుగా ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం-2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీపోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నూతన సంవత్సరంలో ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన మనసూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి, చెడు వ్యక్తులు ఉన్నప్పటికీ, నిర్దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టకుండా చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదురైనా, వాటిని సమర్థంగా అధిగమించడంలో సిబ్బంది అందరూ సమష్టిగా సహకరించారని ప్రశంసించారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టీమ్‌వర్క్‌తో, ఒక కుటుంబంలా ఐక్యతతో, పూర్తి కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్ , భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, వర్టికల్ డీఎస్పీ నారాయణ, సీఐలు, ఆర్ఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షులుగా కెంచె గిరిజా శంకర్

### -వీరశైవ లింగాయత్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నాగర్ కర్నూలు, (నినాదం): జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులుగా కెంచే గిరిజ శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా వీరశైవ లింగాయత్ బలిజ సంఘం నూతన కమిటీ సభ్యులతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కొండవీరన్న అధ్య క్షతన నాగర్ కర్నూలు జిల్లా నూతన కార్యవర్గం గురువారం నాడు ప్రమా ణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షు లుగా కెంచే గిరిజాశంకర్, ప్రధాన కార్యదర్శిగా కే.రాజేష్ కుమార్ కోశాధికారిగా శంకర్, ప్రచార కార్యదర్శిగా బొమ్మిశెట్టి శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా శివశంకర్, ఆనంద్ కుమార్, శెట్టి ప్రసాద్, రాజశేఖర్, విశ్వనాథం సహాయ కార్యదర్శిగా వీరన్న మల్లేష్ ,వీరేశం, గౌరవ అధ్యక్షులుగా కే జెమిని సురేష్ లు నూతన కార్యవర్గంలో ఈ సంవత్సరం కాలం ఉంటారని ఆయన తెలిపారు. కుల సంఘ అభివృద్ధికి, ఆధ్యాత్మిక, సామాజిక సేవలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# కార్పొరేషన్ ముసుగులో మద్యం దందా

### -జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



కొత్తగూడెం, జనవరి 01 (నినాదం): కొత్తగూడెం కార్పొరేషన్ ముసుగులో మద్యం దందాకు తెరలేపారని జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ అయితే అభివృద్ధి జరుగుతుందని పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికి ఆవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేషన్ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కొత్తగూడెం పట్టణంలో రెండు లిక్కర్ మార్ట్ షాపులను,పాల్వంచ పట్టణంలో ఒకటి లిక్కర్ మార్ట్ షాపులను ప్రారంభించారని,సుజాతనగర్ లో జాతీయ ప్రధాన రహదారి పక్కన నాలుగు వైన్ షాపులను ఏర్పాటుచేసి యదేఛ్ఛగా మద్యం దందాకు తెరలేపారని ఘాటువ్యాఖ్యలు చేశారు.కార్పొరేషన్ ఏర్పాటు అయితే నాలుగు పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే పరిశ్రమలు రాకుండా వైన్ షాపులు,లిక్కర్ మార్ట్ లు వచ్చాయని దెప్పిపొడిచారు.కార్పొరేషన్ ముసుగులో విచ్చలవిడిగా మద్యం అందుబాటులోకి రావడం వల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉందని,అభివృద్ధి అంటే మద్యం అమ్మకాలు కాదని,ప్రభుత్వం మద్యం అమ్మకాలపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవికుమార్,గజ్జల శంకర్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి 1(నినాదం) : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన గ్రీటింగ్ కార్డ్స్ పై ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ 'బి' విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను చాటుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించిన కొటేషన్స్ పొందు పరుస్తూ, స్వయంగా తయారు చేసిన అందమైన గ్రీటింగ్ కార్డులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దంపతులకు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డికి, జిల్లా అధికారులు గుడికందుల జ్యోతి, నారీ విజయలక్ష్మి, టీఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లకు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు ఎంతో శ్రద్ధతో, కృషితో రూపొందించిన ఈ గ్రీటింగ్ కార్డులు వారిలోని ప్రతిభ, సృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యతను ప్రతిబింబించాయని ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. జిల్లాలో హాస్టల్ సంక్షేమ అధికారులు, సిబ్బంది విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వం, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు హర్షనీయమని అధికారులు ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుడికందుల జ్యోతి, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, సూపర్నిడెంట్స్ రహీముద్దీన్, వెక్కిరాల శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది అస్లాం ఖాన్, శంకర్, రాకేష్,నెల్లూరి నాగేశ్వర రావు, వెంకటరెడ్డి, తిరుపతిరావు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాల నివాస హక్కుల కోసం రాజీలేని పోరాటం

### న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ స్పష్టం



ఖమ్మం ప్రతినిధి,జనవరి 1 (నినాదం): ప్రజాస్వామ్యానికి కాపలాదారు లుగా నిలిచే జర్నలిస్టులకే నేడు నివాస భద్రత లేకపోవడం అత్యం త దురదృష్టకరమని, ఖమ్మం జర్న లిస్టు కుటుంబాల నివాస హక్కు సాధించే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడ బ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్ర వర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సరాన్ని స్వా గతిస్తూ నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఆయన జర్నలి స్టులను ఉద్దేశించి మాట్లాడారు.నూతన సంవత్సరం కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం మరింత దృఢమైన ఉద్యమాలకు నాంది కావాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు 200 గజా ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే నని, ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయ డం సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల అంశంలో పాలకు లను, అధికారులను నిత్యం ప్రశ్ని స్తూనే ఉంటామని స్పష్టం చేశారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సాగుతున్న పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, వ్యక్తిగత లాభాల కోసం కూడా కాదని సంతోష్ చక్రవర్తి స్పష్టంగా తెలిపారు. ఇది సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల జీవన భద్రత, వారి కుటుంబాల భవిష్యత్తు కోసం సాగిస్తున్న న్యాయపోరాటమని అన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవకుండా కొనసాగితే ప్రశ్నించడం జర్నలిస్టు వృత్తి బాధ్యతేనని వ్యాఖ్యానిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్ జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ గారికి జిల్లా అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల హక్కు ల సాధన కోసం ఐక్యంగా, సంఘటి తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకత్వం స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ?, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధా గాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగకృష్ణ?, సంతోష్ , సతీష్ , కొదుమూరి భద్రయ్య, ఎలు గోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లె ల శిల్ప, కుంభం రవికుమార్, మణి దీప్, దిలీప్, తనుష్, వివేక్, నవీన్, అవినాష్, షకీల్, విగ్నేష్, నరేందర్, స్వర? కుమార్, కాశీరాం, అఖిల్, రఫీ, భూక్య విగ్నేష్, అశోక్, సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీజీవో భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు



పాలేరు డిసెంబర్ 31 ( నినాదం): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో దూరిశెట్టి అనుదీప్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీజీవో నూతన క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్ ను కలెక్టర్ చే ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తర్వాత టీజీవో జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు,మోదుగు వేలాద్రి నూతన సంవత్సర కేకును కట్ చేసి జిల్లా కార్యవర్గ సభ్యులకు గెజిటెడ్ అధికారులకు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కార్యాలయంలో ఈ కార్యక్రమంలో,రాష్ట్ర బాధ్యులు కొండపల్లి శేష ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఉషశ్రీ, కార్యదర్శి శ్రీమతి సుధారాణి,జిల్లా కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వర్లు,రమేష్,సతీష్, భాస్కర్, తాజుద్దీన్, అరుణకుమారి,మంజుల, వరప్రసాద్, శారద, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీమతి నవీన జ్యోతి,జిల్లా వ్యవసాయ అధికారి దన్సరి పుల్లయ్య,తెలంగాణ గెజిటెడ్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు బానోత్ రెడ్డి,బూరుగు శ్రీనివాసు,కుక్కల కార్తీక్, రవికుమార్,పల్లా శ్రీనివాస్, రామచందర్ డాక్టర్ రవి కిరణ్,ప్రవీణ్ కుమార్, తదితరులు హాజరైనారు.

### అంగరంగ వైభవంగా

# నూతన సంవత్సర సంబరాలు..!



పాలేరు డిసెంబర్ 31 (నినాదం): మండలంలోని వివిధ గ్రావాలలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగాపురంతండా లో వరి నాట్లు వేసే కూలీలు పొలాల వద్దనే కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘ నంగా నిర్వహించారు.కూలీలు ఈ ఏడాది అంతా కలిసిరావాలని.రైతులు కూలీలు సంతోషంగా ఉండాలని కోరుతూ.మహిళ కూలీలు సంబురాలు చేశారు.పలు చర్చి లలో తెల్లవారు జామున నుంచే సంబురాలు చేపట్టారు. కోనాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకురాలు తిగుళ్ల భవాని ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.పాకనాటి కన్నారెడ్డి. చెరుకుపల్లి రాజేష్, మందడి నాగశ్రీను,వుల్లోజి ప్రభుదాసు,మేకల అర్జున్. చెరుకుపల్లి ఉపేందర్.కొత్తపల్లి నవీన్,తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు.. దుష్ప్రచారాలను నమ్మొద్దు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఖమ్మం జిల్లాలో 13,453 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు



ఖమ్మం ప్రతినిధి, జనవరి01:(నినాదం): సాగు చేసే రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు ఖ మ్మం జిల్లాలో పూర్తిగా అందుబా టులో ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి తెలిపారు. యూరి యా కొరత ఉందని జరుగుతున్న దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని కలెక్టర్ సూచించారు. రైతులకు సకాలంలో యూరియా సరఫరా జరిగేలా జిల్లా యంత్రాం గం ముందస్తు ప్రణాళికతో సమగ్ర చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్) మరియు ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో మొత్తం 13,453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు రైతులకు 22,472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు.యూరియా పంపిణీ వ్యవహారాన్ని జిల్లా యంత్రాంగం జిల్లా వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తున్నాయ ని స్పష్టం చేశారు. యూరియా సరఫరా సంబంధితంగా రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా, తమ మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### - రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి01(నినాదం): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టీఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, తదితరులు, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ అధికారులు



మణుగూరు జనవరి 1 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ అధికారులు పెద్ద ఎత్తులో సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు అన్ని శాఖల ఉద్యోగులు గురువారం పినపాకనియో జకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు పెద్ద ఎత్తులో శుభాకాంక్షలు తెలిపిన అన్ని శాఖ అధికారులు. నూతన సంవత్సర వేడుకలను అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయంలో జరుపుకొని, అనంతరం న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ముందుగా మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలో ఏడూల బయ్యారం పోలీసులు, మణుగూరు పోలీసులు, అశ్వాపురం మండల పోలీసులు డిఎస్పి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మణుగూరు రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తాసిల్దారు నరేష్ ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక ఎంపీడీవో శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కార్యాలయం సి బ్బంది ఎమ్మెల్యేని కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. అలా గే స్థానిక ఫారెస్ట్ సబ్ డివిజన్ అధికారి సయ్యద్ ముక్బుద్ రేంజ్ ఉపేందర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజే శారు. నూతన సంవత్సర శుభాకాం క్షలు వేడుకలు మణుగూరు మండ లంలో ప్రశాంతంగా ముగియడంతో మణుగూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి రవీంద్రారెడ్డి పోలీస్ సిబ్బందికి మరియు ప్రజలకి అభినందనలు తెలియజేశారు. మణుగూరులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీసులు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలకు మణుగూరు డిఎస్పి న్యూ ఇయర్ శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి తెలియజేశారు.

### అభయ వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్

# పాలకమండలి ప్రమాణ స్వీకారం



ఖమ్మం, జనవరి 1(నినాదం): శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన పాలకమండలి సభ్యులు గురువారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ గా అల్లిక అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా బెల్లి కొండలరావు కోశాధికారిగా పల్లపు సత్యం గౌరవ అధ్యక్షులుగా బొల్లి కొమరయ్య గౌరవ సలహాదారులుగా. పల్లెబోయిన చంద్రయ్య, దండ జ్యోతి రెడ్డి,,మేకల వీరన్న ఉపాధ్యక్షులు. గుగులోతు మణికంఠ, సహాయ కార్యదర్శిగా గుగులోతు విజయ, ప్రచార కార్యదర్శిగా. ఐతనమైన వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ. పురం తిరుపతయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు బానోతు సూర్యం, భానోత్ మల్సూర్ నాయక్, కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం అనంతరము పదవి బాధ్యత స్వీకరించడం జరిగింది.

### అక్రమంగా నరికిన

# ఫారెస్ట్ భూములను పేదలకు పంచాలి

### - రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్



మణుగూరు జనవరి 1 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణు గూరు మండలంలో గుట్ట మల్లారం ప్రాంతంలో ఇసుక బకాసురులు అక్రమ మార్గంలో నరికిన ఫారెస్ట్ భూములను, వెంటనే నిరుపేదలకు పంపిణీ చేయాలని లేదంటే తీవ్ర ఆందోళనకు సిద్ధంగా ఉన్నట్లు అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది. గురువారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వాళ్ళు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనుమతులు తీసుకున్నా మని చెప్పి గుట్ట మల్లారం వద్ద రిజర్వ్ ఫారెస్ట్ భూములను రాజకీ య అండదండలతో చెట్లను నరికి ఫోర్ లైన్ రోడ్ వేసిన పట్టించుకోని అటవీ శాఖఅధికారులు చేస్తున్న వికృత చేష్టలు వెంటనే నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రిజర్వ్ ఫారెస్ట్‌ని నరికే అనుమతు లను ఏ అధికారి ఇచ్చారు ఏ ప్రభు త్వం మంజూరు చేసింది అటవీశాఖ అధికారులు వెంటనే వివరణ ఇవ్వా లని మహిళా మండలి డిమాండ్ చేసింది. పేదవాడు అడవి నరికితే నేరం ఉన్నవాడు పలుకుబడి కలిగిన వ్యక్తులు రిజర్వ్ ఫారెస్ట్ నరికితే ఫారెస్ట్ అధికారులే వారిని రక్షించే ప్రయత్నం చేయటం చట్టవిరు ద్ధమని వారి సందర్భంగా పేర్కొన్నా రు. ఇసుక కోరీల బకాసురుల కోసం రాజకీయ పార్టీలు, అటవీ శాఖ అధికారులు చేస్తున్న కుటిల ప్రయత్నాలకు స్వస్తి పలకాలని వారి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ అనుమతులు ఉన్నాయని చెబుతూ గుట్ట మల్లారం వద్ద ఇసుక ర్యాంపు కోసం మామూలు మత్తులో వేల సంఖ్యలో దశాబ్దాల కాలం నాటి అడవులను నరికి వేయటం చాలా దారుణమని వారి సందర్భంగా ఆం దోళన వ్యక్తం చేశారు. అడవులను రక్షించాల్సిన ఫారెస్ట్ అధికారులే అక్రమార్కులకు సహకరిస్తూ అడవు ల్లోనే భక్షించే ప్రయత్నాలు చేయటం రాజ్యాంగం విరుద్ధమని వారి పేర్కొ న్నారు. కమలాపురం, రాయి గూ డెం వంటి ప్రాంతాల్లో వారి సొంత భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటేనే తమ భూమి అంటూ స్వాధీనం చేసుకునే అటవీశాఖ అధి కారులు, కొన్ని వేల చెట్లను తొలగించి వన్యప్రాణులకు ఆవాసం లేకుండా చేశారని ఇటువంటి చర్య లు రాజ్యాంగం విరుద్ధం కాదా అని వారు ప్రశ్నించారు. నరికి వేసిన అటవీ ప్రాంతంలో బేస్ క్యాంపులు ఏర్పాటు చేసి అదే దారిలో నడిచే ఇసుక లారీల ద్వారా 100 నుంచి 200 రూపాయలు అడివిశాఖ అధి,కారులు ఎవరి అనుమతితో వసూ లు చేశారో చెప్పాలని వారి డిమాం డ్ చేశారు. అనుమతులు లేవంటూ జలపాతాలకు దారి అంటూ మాట మార్చి ప్రజలను పక్కదారి పట్టించి పబ్బం గడుపు కొన్న అడివిశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెంసరోజ ఎండి షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు టీజేఎఫ్ అండగా ఉంటుంది







### టి యు డబ్ల్యూ జే టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

### ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు

### అట్ట హాసంగా న్యూ ఇయర్ వేడుకలు

ఖమ్మం ప్రతినిధి, జనవరి 1: (నినాదం): జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టిజెఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోటి ఆదినారాయణ అన్నారు. నూతన సంవత్స ర సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్ )జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ (టీజేఎఫ్) మహాసభ గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన ఎంతటి కష్టం వచ్చినా తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్లు, హెల్త్ కార్డుల ఇతర జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో పాలక పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయ ని, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం చేసే ఉద్యమాలలో తమ యూనియన్ ముందుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరగబోయే ఆందోళన కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున భాగ స్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ కమిటీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్ర మాలతో ప్రెస్ క్లబ్ సుందరంగా రూపు దిద్దుకుందని ఇదే సమిష్టి కృషితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గురువారం జరిగిన ప్రెస్ క్లబ్ కమిటీ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ (టీజేఎఫ్) కమిటీ అధ్యక్షులుగా గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, పోన్నేబోయిన పానకాలరావు, వి5 యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్ .వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా , మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, దండాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, పులి శ్రీను, ఈసీ మెంబర్లుగా ఎ .మురళి, లక్ష్మణ్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, శంకర్ ,అప్పారావు, విశ్వ సేన రవీందర్, రోసి రెడ్డి, శ్రీధర్, రాజేంద్రప్రసాద్ తోపాటు మొత్తం 21 మందితో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### జిల్లాలో 1708 మంది

# కుష్టు అనుమానితులు

### - 2,47,693 ఇండ్ల సందర్శన.. 8,89,635 మంది వ్యక్తుల పరిశీలన

### - డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 1(నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే పూర్తయినట్లుగా డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్ తెలిపారు. గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటి ఇంటి సర్వే కార్యక్రమంలో 1436 టీమ్లు పాల్గొని 2,47,693 ఇండ్లను సందర్శించి, 8,89,635 మంది వ్యక్తులను, జిల్లాలో ప్రతి ఇంటిలోని వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించి 1708 మంది కుష్ఠ‘ అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు, ఉప కేంద్రాలలో డీపీఎంఓలు నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు వచ్చిన అనుమానిత కేసులలో నలుగురిని కుష్టు వ్యాధిగ్రస్తులుగా నిర్ధారించి మందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. సమాసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర?ంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి తిమ్మిరిగా గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినటయితే వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు. వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును, అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. సమాజంలో ఇంకా కుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి, వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపిం పచేస్తున్నారని తెలియజేశారు.

# ప్రజలకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన చంద్రబాబు

**హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడి**



**అమరావతి,జనవరి1(నినాదం):** రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు 2026 సంవత్సరంలో రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం చేరుకోవడంలో ఈ ఏడాది మరెన్నో అడుగులు పడాలని ఆకాంక్షించారు. 2025లో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాల్ని అందించిందన్నారు. ఎన్నో మైలురాళ్లను చేరుకుందని.. అనేక సంక్షేమ, అభివృద్ధి పనులకు నాంది పలికిందని గుర్తు చేశారు. ఇది ఒక సంవత్సరం కాదు.. నాటి విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు అని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలు, సమస్యలు, సవాళ్లను అధిగమించామని చెప్పారు. 2026లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగనుందన్నారు. ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని చెప్పారు.మరోవైపు సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో 2026లో తొలి సూర్యోదయం అరకు లోయ నుంచి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. అరకు లోయలో సూర్యోదయం వీడియోలు సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిబద్ధులైన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, వారి నేతృత్వంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంత్రివర్గ సహచరులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసన మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, శాసన సభాపతి, ఉప సభాపతి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అందరం సమష్టిగా అడుగులు వేద్దామని పిలు పునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన రథం సక్రమ మార్గంలో పరుగులు తీయడంలో భాగస్వాములైన చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ముఖ్యకార్యదర్శులు, హెచ్ ఓ డీలు, జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఇతర ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు, జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మేలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అందరూ మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల ప్రమోషన్లు పొందిన ఐఏఎస్ అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమైన డీజీపీ, ఏడీజీ, ఐజీలు, రేంజ్ డీఐజీలు, సిటీ పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఏఎస్పీలు, డివిజన్, సర్కిల్ అధికారులు, ఎస్సైలు, కానిస్టేబుల్స్, రిజర్వ్, బెటాలియన్ సిబ్బంది, హోమ్ గార్డులకి మన స్ఫూర్తిగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విపత్తు నిర్వహణ దళాలు, అగ్నిమాపక సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

**అమరజీవి జలధారలు**
**కార్యక్రమంతో నీటి సంరక్షణ**
**గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'**
**డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల**



**అమరావతి, జనవరి 1(నినాదం):** గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**P GANNAVARAM**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**03.04.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, Door No:5-121,
Near Bala Balaji Cinema Hall, Main Road
P Gannavaram, P Gannavaram Mandalam,
Dr. B.R.Ambedkar Konaseema District,
Andhra Pradesh State, Pin – 533240.
Phone No - 08855289938,
09188902898, 09567271647.
Email id : mgpga3490@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# ఏపిలో రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు

**రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం విక్రయం**



**అమరావతి,జనవరి1(నినాదం):** న్యూఇయర్ వేడుకల సందర్భంగా మందుబాబులు అరుదైన రికార్డు సృష్టించారు. డిసెంబర్ 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. బుధవారం ఒక్కరోజులో రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పుకొచ్చారు. ఈ విక్రయాల్లో 2,20,719 కేసుల మద్యం, 95,026 కేసుల బీరు విక్రయించినట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే రూ.60 కోట్లమేర ఎక్కువగా మద్యం తాగారు లిక్కర్ ప్రియులు. గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రూ.112 కోట్ల విలువ కలిగిన మద్యం మాత్రమే విక్రయించారు. 2024 డిసెంబర్ 31లో 1,26,128 మద్యం కేసులు, 68,754 బీర్ కేసులు మాత్రమే అమ్మకమయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ 31న అమ్మకాలు గత సంవత్సరం కంటే గణనీయంగా పెరిగాయని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈ సంవత్సరం మద్యం వినియోగం పెరుగుదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో గణనీయమైన ఆదాయం లభించిందని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. మద్యపాన ప్రియుల వినియోగం, ప్రత్యేకంగా హాలీడే సీజన్, కొత్త సంవత్సర వేడుకలు, పార్టీలు వంటి సందర్భాల్లో పెరుగుతునట్లు అంచనా వేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో పబ్‌లు, బార్లు, రెస్టారెంట్లు, మార్కెట్లలో మద్యం వినియోగం సాధారణ కంటే ఎక్కువగా ఉందని తెలిపారు.జనవరి 1వ తేదీన కూడా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గత ఏడాదితో సరిపోల్చినప్పుడు ఈ ఏడాది ప్రారంభంలో కూడా మద్యం, బీరు అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు. మద్యపాన సరఫరా, మార్కెట్ డిమాండ్, వినియోగదారుల సంఖ్య, వేడుకల సీజన్ వంటి అంశాలు ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయని తెలిపారు. ఏపీలో ఈ రకమైన రికార్డు అమ్మకాలు, ఎక్సైజ్ శాఖకు గణనీయమైన ఆదాయం అందించిందని అధికారులు పేర్కొన్నారు. కాగా, మద్య పానంపై నియంత్రణలు, వయస్సు పరిమితులు, లైసెన్సింగ్ వంటి నియమాలను కూడా ఏపీ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోందని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

**చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా**
**కెసిఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం**



**నెల్లూరు,జనవరి1(నినాదం):** కూటమి ప్రభుత్వం రాకతో రామ రాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం – 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారని ÷ర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

## గవర్నర్ నజీర్‌కు పలువురు శుభాకాంక్షలు

**విజయవాడ,జనవరి1(నినాదం):** ఆంధ్రప్రదేశ్ లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కసాపురం ఆంజనేయుడిని దర్శించుకున్న మంత్రి కేశవ్

**అనంతపురం,జనవరి1(నినాదం):** అనంతపురం జిల్లా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గురువారం ఉదయం మంత్రికి ఆలయ ఈవో విజయరాజు, వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి పూజ సామగ్రిని సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు వారికి స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తెదేపా నాయకులు, ఆలయాధికారులు ఉన్నారు.

## తిరుమలలో పెరిగిన రద్దీ

**-మూడోరోజూ కొనసాగిన వైకుంఠ దర్శనాలు**

**తిరుమల,జనవరి1(నినాదం):** తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. అలిపిరి వద్ద వాహనాలు రద్దీగా మారాయి. కొత్త సంవత్సరం కావడంతో కొండపైకి వేలాదిగా భక్తులు తరలిచ్చారు. శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న ప్రారంభమైన వైకుంఠద్వార దర్శనాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. మొదటి 3 రోజులు ఈ–డిప్ దర్శన టోకెన్లు కలిగిన భక్తులను అనుమతించారు. వారిని శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల నుంచి టోకెన్లను స్కాన్ చేసి దర్శన క్యూలైన్లలోకి అనుమతించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. ఇప్పటివరకు 1,77,337 మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ–డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులను శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించేందుకు వీలుగా అక్టోపస్ భవనం పాయింట్ నుంచి సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు.

## నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

**-ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య**

**నంద్యాల,జనవరి1(నినాదం):** కడుపున పుట్టిన పిల్లలను తల్లిదండ్రులు ఎంతో అపురూపంగా చూసుకుంటారు. అలాంటిది ఓ తండ్రి మాత్రం పిల్లల విషయంలో ఎంతో కర్కశంగా ప్రవర్తించాడు. తన రెక్కల కింద దాచుకోవాల్సిన చిన్నారులను తనే పొట్టనబెట్టుకున్నాడు. ఆపై అతడూ దారుణానికి పాల్పడ్డాడు. నంద్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. నంద్యాల జిల్లా తొడుములదిన్నెలో దారుణం జరిగింది. కన్నబిడ్డలను అతి కిరాతకంగా చంపేశాడో తండ్రి. తన ముగ్గురు పిల్లలను కడతేర్చిన తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చనిపోయిన ముగ్గురు చిన్నారులు కావ్య(7), ధ్యానేశ్వరి(4), గగన్(2)లుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అసలు ముగ్గురు చిన్నారులను తండ్రి ఎందుకు చంపేశాడు? ఇందుకు గల కారణాలు ఏంటి? కుటుంబ కలహాలు ఏమన్నా ఉన్నాయా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## తిరుమల లడ్డూకు భలే గిరాకీ

**-భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు**

**తిరుమల,జనవరి1(నినాదం):** గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్ఠలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

## అర్ధరాత్రి నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**హైదరాబాద్,జనవరి1(నినాదం):** న్యూఇయర్ వేడుకలు నగరంలో అంబరాన్నంటాయి. చిన్నా ,పెద్ద అనే తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆట, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ అంతాటా సందడి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. కాగా, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు నమోదు చేశారు.నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం

# కీలక నిర్ణయం

**నేటినుంచి జిల్లాల వారిగా**
**పాస్ పుస్తకాల అందజేత**
**మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడి**




**అమరావతి,జనవరి1(నినాదం):** పాస్ పుస్తకాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం నుంచి జిల్లాల వారిగా పాస్ పుస్తకాలను అందజేస్తామని ప్రకటించారు. ఆయా మండలాల వారీగా ఓ షెడ్యూల్ ఇస్తామని స్పష్టం చేశారు. ఆ పాస్ పుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే తెలియ చేయాలని, ఇంటికి వచ్చి అధికారులు సరి చేస్తారని చెప్పుకొచ్చారు. రెవెన్యూ క్లినిక్‌లు అన్ని జిల్లాల్లో విస్తరించి భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని వివరించారు. ఈ సంవత్సరం భూమి నామ సంవత్సరంగా ఉంటుందని వెల్లడించారు. సమస్యలు పరిష్కారం అవ్వడంతో పాటు తప్పు చేసిన వారిని శిక్షిస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సరం వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 5 రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు నూతన సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తొలి సంతకం చేశారు. మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగించినట్లు మంత్రి చెప్పారు. ప్రైవేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు దానిని సుమోటోగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధించిన పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశించారు. రైతులు, భూ యాజమానుల హక్కులను రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అన్నారు.

## ఉజ్జయిని

# మహాకాళేశ్వరుడి సేవలో స్మృతి మంధాన

**భస్మహారతితో పాల్గొన్న**
**మహిళా జట్టు సభ్యులు**



**ఉజ్జయిని,జనవరి1(నినాదం):** భారత మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన తన సహచరులైన షెఫాలీ వర్మ, రేణుకా సింగ్ ఠాకూర్, స్నేహ్ రాణా, రాధా యాదవ్, అరుధంతిరెడ్డి తదితరులతో కలిసి ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ దేవాలయాన్ని సందర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అలాగే భస్మ హారతికి హాజరయ్యారు. భారత మహిళల జట్టు తాజాగా శ్రీలంకతో జరిగిన అయిదు టీ20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన విషయం తెలిసిందే. తిరువనంతపురం వేదికగా జరిగిన చివరి టీ20లో టీమ్ఇండియా 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. టీ20ల్లో ఓ జట్టు ఇలా 5–0 తేడాతో సిరీస్ గెలవడం ఇది కేవలం మూడోసారి మాత్రమే. ఇంతకుముందు 2019లో వెస్టిండీస్, 2024లో బంగ్లాదేశ్ ఈ ఫీట్ సాధించాయి. స్వదేశంలో ÷నెల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి, వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకున్న తర్వాత టీమ్ఇండియా ఈ టీ20 సిరీస్‌ను గెలుచుకొని రికార్డ్ సృష్టించింది. భారత జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలో, మేలో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. తర్వాత ఇంగ్లాండ్ వేదికగా.. జూన్ 12 నుంచి జులై 5 వరకు టీ20 వరల్డ్ కప్ 2026 జరగనుంది. ఇప్పటికే వన్డే వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకున్న టీమ్ఇండియా పొట్టి కప్‌ను కూడా కైవసం చేసుకోవాలని చూస్తోంది.

## న్యూయార్క్ సిటీ మేయర్‌గా మామ్‌దానీ ప్రమాణం

**న్యూయార్క్,జనవరి1(నినాదం):** అమెరికాలోని న్యూయార్క్ సిటీ మేయర్‌గా జోహ్రాన్ మామ్‌దానీ బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. చరిత్రాత్మకమైన మన్‌హట్టన్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. ఖురాన్ గ్రంథంపై చేయి వేసి ఆయన ప్రమాణం చేశారు. మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేపట్టడాన్ని గౌరవంగా, జీవితకాల అవకాశంగా భావిస్తున్నట్లు మామ్‌దానీ తెలిపారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటా జేమ్స్ ప్రమాణం చేయించారు. న్యూయార్క్ సిటీకి తొలి ముస్లిం మేయర్‌గా మామ్‌దానీ నిలిచారు. ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం జరగడం గమనార్హం. భారతీయ మూలాలు ఉన్న మామ్‌దానీ ఆఫ్రికాలో జన్మించారు. న్యూయార్క్ సిటీకి మేయర్‌గా అతిపిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశారు. మామ్‌దానీ వయసు 34 ఏళ్లు. ఫ్రీ చైల్డ్‌కేర్, ఫ్రీ బస్సులు లాంటి ఎన్నికల హామీలు చేశారాయన. ఉగాండా రాజధాని కంపాలాలో మామ్‌దానీ జన్మించారు. ఫిల్మ్‌మేకర్ మీరా నాయర్, మహమూద్ మామ్‌దానీ దంపతులకు ఆయన పుట్టారు.

## శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ

**శ్రీశైలం, జనవరి 1(నినాదం):** శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

## బంగలాలో హిందువులపై ఆగని దాడులు

**మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి**

**ఢాకా, జనవరి 1(నినాదం):** బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు. మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## భారీగా పెరిగిన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు

**న్యూఢిల్లీ,జనవరి1(నినాదం):** విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీగా తగ్గించాయి. విమానయాన రంగానికి ఊరట కల్పిస్తూ ఏటీఎఫ్ ధరలో 7.3 శాతం మేర కోత పెట్టాయి. అదే సమయంలో కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.111 చొప్పున పెంచాయి. నెలవారీ మదింపులో భాగంగా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ ధరల సవరణ చేపట్టాయి. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి. ధరల సవరణ తర్వాత దిల్లీలో ఏటీఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వరుసగా మూడుసార్లు ఏటీఎఫ్ ధరలను పెంచుతూ వచ్చాయి. చమురు కంపెనీల తాజా నిర్ణయంతో విమానయాన సంస్థలపై ఆర్థికంగా భారం తగ్గనుంది. విమానాలు నడిపేందుకు అయ్యే మొత్తం ఖర్చులో ఏటీఎఫ్‌దే 40 శాతం వాటా. స్థానిక ట్యాక్సుల కారణంగా ఏటీఎఫ్ ధర దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కోలా ఉంటుంది. మరోవైపు 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను చమురు కంపెనీలు రూ.111 చొప్పున పెంచాయి. తాజా నిర్ణయంతో దిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,691.50కి చేరింది. గత రెండు నెలలుగా ఈ ధరలను చమురు కంపెనీలు తగ్గించుకుంటూ వచ్చాయి. ధరల పెంపు నిర్ణయంతో హోటళ్లు, రెస్టరంట్లపై భారం పడనుంది. అదే సమయంలో ఇంట్లో వాడే ఎల్పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పూ లేదు. చివరిసారిగా 2025 ఏప్రిల్‌లో రూ.50 చొప్పున పెంచాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ఏటీఎఫ్, ఎల్పీజీ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తుంటాయి.

## కొత్త ఆశలతో..కొత్త ఏడాదిలోకి ప్రవేశం

**-ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముర్ము, మోడీ**

**న్యూఢిల్లీ, జనవరి1(నినాదం):** పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం.

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు

సంపాదకీయం

గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్ఈ పంచాయితీకి బిఆర్ఎస్ సిద్ధం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్దం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం`నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం`బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్టులోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ లాన్‌చేసిందన్నది బిఆర్ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడిరచిందన్నది బిఆర్ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

# పచ్చని అడవి తల్లుల జాతర..
# మేడారం జాతర




**సమ్మక్క సారలమ్మ జాతర లేదా మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు పొందిన సమ్మక్క సారలమ్మ జాతర. తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఆదివాసీల అతిపెద్ద గిరిజన పండుగ. ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన తెగ వారి జాతర. ప్రస్తుతం తాడ్వాయి మండలం ములుగు జిల్లాలో అంతర్భాగం తాడ్వాయి మండలం మేడారం ప్రాంతంలో రెండు సంవత్సరాలకు ఒకసారి ఈ జాతర జరుగుతుంది. అన్యాయాన్ని చట్టానికి వ్యతిరేకంగా పాలించిన పాలకులతో తల్లీ కూతుళ్లు సమ్మక్క సారలమ్మలు పోరాటాలు చేశారు.**

కుంభమేళా తర్వాత దేశంలోనే అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటున్న జాతర ఇది. 2018లో 10 మిలియన్ల మంది ప్రజలు పాల్గొన్నారు. ఆదివాసీలను వన దేవతలు కాపాడుతారని నమ్ముతారు. మేడారం దండకారణ్యంలో రిజర్వ్ ఫారెస్ట్ లో భాగమైన ఏటూరు నాగారం వన్యప్రాణుల అభయారణ్యంలో ఉన్న గ్రామం. సమ్మక్క అద్భుత శక్తుల గురించి అనేక పురాణాలు ఉన్నాయి. ఆదివాసీల కథనం ప్రకారం 13వ శతాబ్దంలో కోయతెగకు చెందిన ఒక దళం విహారయాత్ర నుండి తిరిగి వస్తుండగా పుల్లలతో ఆడుకుంటున్న చిన్న అమ్మాయిని చూశారని సైన్యాధ్యక్షుడు ఆ చిన్నారీని చూసి ఆమె ధైర్య సాహసాలకు స్ఫూర్తి పొంది దత్తత తీసుకొని సమ్మక్క అని పేరు పెట్టాడు. తర్వాత ఆమె పొరుగు ఆదివాసుల సమూహం నాయకుడిని వివాహం చేసుకున్నది. సారక్క అనే కుమార్తెకు జన్మనిచ్చింది. అక్కడ ప్రజలను పన్నులు కట్టమని బలవంతం చేసినందుకు కాకతీయ రాజులకు వ్యతిరేకంగా తల్లి మరియు కుమార్తెలు ఇద్దరు నిరసన తెలిపారు. ఇద్దరు మహిళలు ధైర్యంగా పోరాడి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆలయాన్ని కోయ తెగవారు కృతజ్ఞతగా నిర్మించారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆదివాసి గిరిజన పండుగ జాతరగా పరిగణించబడే సమ్మక్క సారలమ్మ జాతర రెండేళ్లకు ఒకసారి వస్తుంది. జంపన్న వాగు గోదావరి నది ఉపనది. చరిత్ర ప్రకారం జంపన్న ఆదివాసి యోధుడు. కాకతీయ సైన్యంతో జరిగిన యుద్ధంలో మరణించినందుకు జంపన్న వాగు అని పేరు వచ్చింది. జంపన వాగు ఇప్పటికి జంపన రక్తంతో కలిసిందని అందుకే ఎరుపు రంగులో ఉంటుందని చెప్తారు. అసలుఈ పండుగ మాఘమాసంలో పౌర్ణమి రోజున ప్రారంభమవుతుంది. అంటే పౌర్ణమి సాయంత్రం అడవిలోని కన్నేపల్లి గ్రామాన్ని సారక్కను తీసుకువచ్చి చెట్టు కింద మట్టి వేదికపై ఉంచడం ఆనవాయితీ.

**మేడారం చరిత్ర: క్రీస్తు శకం 13వ శతాబ్దంలో కాకతీయుల సామంత రాజు మేడారం ప్రాంతాన్ని పరిపాలించేవాడు. ప్రతి సంవత్సరం కాకతీయ ప్రభువైన ప్రతాపరుద్రునికి కప్పం చెల్లించేవారు. ఒక సంవత్సరం అనావృష్టి వల్ల కప్పం చెల్లించలేదు. పగిడిద్దరాజు కప్పం కట్టలేదని ప్రతాపరుద్రుని సేనాని యుగంధరుడు మేడారం పై యుద్ధానికి వస్తాడు. ఈ యుద్ధంలో పగిడిద్దరాజు అతని సేనాని జంపన మరణిస్తాడు. విషయం తెలుసుకున్న సమ్మక్క సారక్కలు గిరిజనులతో కలిసి పోరాడగా చివరకు సమ్మక్క మరణించగా సారలక్క అడవిలోకి వెళ్లిపోయింది.**



జాతర విశేషాలు: అతిపెద్ద గిరిజన జాతరగా పేర్కొనే ఈ జాతర రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర పండుగగా గుర్తించింది. 13వ శతాబ్దానికి నేటి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలోని పొలాస ను పాలించే గిరిజన ధర మేడరాజుకు దైవ ప్రసాదంగా అడవిలోకి లభించిన బాలికను సమ్మక్క అని పేరు పెట్టి పెద్ద చేసి సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకు వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన, అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ ఆకాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తాడు. ఆయన దాడిని తట్టుకోలేక మేడ రాజు మేడారం పారిపోయి అజ్ఞాతవాసంలో ఉన్నాడు. మేడారాన్ని పాలించే కోయరాజు పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటక పరిస్థితుల కారణంగా కపం కట్టలేక పోతారు. కప్పం కట్టకపోవడంతో పాటు మేడ రాజుకు ఆశ్రయం కల్పించడంతో కోయ గిరిజనుల సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు నూరి పోసినారు అనేఅనే కారణంతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధర్ ని తో మేడారంపై దండెత్తమని ఆజ్ఞాపించాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క నాగమ్మ జంపన్న గోవిందరాజులు వేరువేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం సాగించారు. కానీ కాకతీయుల సేనల దాటికి తట్టుకోలేక మేడరాజు పగటిద్ద రాజు సారలమ్మ నాగులమ్మ గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. అప్పటినుండి సంపెంగ వాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలి తీరున కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతూ విరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు చలించి పోయాడు చివరకు శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధభూమి నుండి నిష్క్రమించి చిలకల గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యలో అదృశమైంది. సమ్మక్కని వెతుక్కుంటూ వెళ్లిన గిరిజన వీరులకు ఆమె జడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు కుంకుమలు గల భరణి వారికి కనిపించింది. సమ్మక్క తల్లి కుంకుమ భరణి లో ఒదిగి దర్శనమిచ్చిందని వారు భావించి మేడారంలో యుద్ధం జరిగిన ప్రదేశంలో రెండు గద్దెలను ఏర్పాటు చేసి అక్కడ ప్రతిష్టించారు. అప్పటినుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి నాగసుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో గొప్పగా జరుపుకుంటారు. యుద్ధ భూమిలో వీరత్వానికి నిదర్శనంగా జరుపుకునే అతిపెద్ద పండుగ ఈ మేడారం సమ్మక్క సారక్క జాతర పండుగ.

జాతర విధానం: సమ్మక్క సారమ్మ జాతర మొదటి రోజున కన్నెపల్లి నుండి సారలమ్మ ను గద్దె వద్దకు తీసుకు వస్తారు. రెండవ రోజున చిలకలగుట్టలో భరణి రూపంలో ఉన్న సమ్మక్కను గద్దపై ప్రతిష్టిస్తారు. మూడవ రోజున అమ్మవార్ల ఇద్దరు గద్దెలపై కొలువు తీరుతారు. నాలుగవ రోజు సాయంత్రం ఆవాహన పలికి దేవతలను ఇద్దరినీ యధాస్థానానికి తరలిస్తారు. ఈ జాతరలో గద్దెల వద్ద వంశపారపర్యంగా వస్తున్న గిరిజనులే పూజారులుగా కావడం ఈ జాతర యొక్క ప్రత్యేకత. తమ కోరికలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) నైవేద్యంగా సమర్పించుకుంటారు.

**జాతరకు ప్రభుత్వ ఏర్పాట్లు:**

దేశంలోనే కనీవిని ఎరగని రీతిలో జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ జాతరకు ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన 251 కోట్లతో మేడారం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. 2026 లో జరిగే పండుగను భారతదేశమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా న భూతో న భవిష్యత్తుగా జరపాలనే ఆశయంతో జాతర ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తుంది.

**పందిరి శ్రీనివాసులు. ఎంఏ( జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజే( జర్నలిజం) పిజిడిసిజే (జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.**

# ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు



## భారీగా సాగిన మద్యం అమ్మకాలు
## డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

హైదరాబాద్ : రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి. అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్‌శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త వ్యాపారులకు తొలినెలలోనే మంచి ఆదాయం రావడంతో ఆనందం వ్యక్తమవుతోంది.

## భారీగా పెరిగిన ఏవియేషన్
# టర్బైన్ ఫ్యూయల్ ధరలు

**న్యూఢిల్లీ,జనవరి1(నినాదం):**

విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీగా తగ్గించాయి. విమానయాన రంగానికి ఊరట కల్పిస్తూ ఏటీఎఫ్ ధరలో 7.3 శాతం మేర కోత పెట్టాయి. అదే సమయంలో కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.111 చొప్పున పెంచాయి. నెలవారీ మదింపులో భాగంగా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ ధరల సవరణ చేపట్టాయి. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి. ధరల సవరణ తర్వాత దిల్లీలో ఏటీఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వరుసగా మూడుసార్లు ఏటీఎఫ్ ధరలను పెంచుతూ వచ్చాయి. చమురు కంపెనీల తాజా నిర్ణయంతో విమానయాన సంస్థలపై ఆర్థికంగా భారం తగ్గనుంది. విమానాలు నడిపేందుకు అయ్యే మొత్తం ఖర్చులో ఏటీఎఫ్‌దే 40 శాతం వాటా. స్థానిక ట్యాక్సుల కారణంగా ఏటీఎఫ్ ధర దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కోలా ఉంటుంది. మరోవైపు 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను చమురు కంపెనీలు రూ.111 చొప్పున పెంచాయి. తాజా నిర్ణయంతో దిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,691.50కి చేరింది. గత రెండు నెలలుగా ఈ ధరలను చమురు కంపెనీలు తగ్గించుకుంటూ వచ్చాయి. ధరల పెంపు నిర్ణయంతో హోటళ్లు, రెస్టరంట్లపై భారం పడనుంది. అదే సమయంలో ఇంట్లో వాడే ఎల్‌పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. చివరిసారిగా 2025 ఏప్రిల్‌లో రూ.50 చొప్పున పెంచాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ఏటీఎఫ్, ఎల్‌పీజీ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తుంటాయి.



# రంగుల 'రాజకీయం'.. రగడలో సామాన్యం!

**తెలంగాణ మున్సిపల్ రాజకీయం ఇప్పుడు ఒక రంగుల అంగడిని తలపిస్తోంది. సిద్ధాంతాలు గాలికి ఎగిరిపోయాయి.. విలువలు విలుప్తమయ్యాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. గెలిచిన పార్టీకి కాకుండా, గద్దెనెక్కిన పార్టీకి జై కొట్టడమే పరమావధిగా సాగుతున్న వలసల పర్వం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టుగా మారింది. దాదాపు 65 శాతం మంది ప్రజాప్రతినిధులు కండువాలు మార్చేసి 'అధికార రక్షణ' వెతుక్కుంటున్నారు. వేసిన ఓటు ఒకరికి.. నేడు ఆ నాయకుడు చేరింది మరొకరికి అన్నట్లుగా ఉన్న తీరుతో సామాన్య ఓటరు నివ్వెరపోతున్నాడు.**

నిధుల కోసమేనా నగారా'?

ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల కోసం చేస్తున్న హడావుడి వెనుక ప్రజాస్వామ్య స్ఫూర్తి కంటే 'ఆర్థిక అవసరం' ఎక్కువగా కనిపిస్తోంది. కేంద్ర 15వ ఆర్థిక సంఘం నుండి రావాల్సిన 720 కోట్ల రూపాయల నిధులు గాలిలో వేలాడుతున్నాయి. మార్చి 2026 నాటికి ఎన్నికైన పాలకవర్గం కొలువుదీరకపోతే నిధులు వెనక్కి పోయే ప్రమాదం ఉంది. అందుకే, డిసెంబర్ 30న ఎన్నికల సంఘం చకచకా కసరత్తు మొదలుపెట్టింది. ప్రజల సమస్యల పరిష్కారం కంటే, ఖాళీగా ఉన్న మున్సిపల్ ఖజానాను నింపుకోవడమే ఈ 'ఉరుకులు పరుగుల' ఎన్నికల అసలు ఉద్దేశమని స్పష్టమవుతోంది.

కుర్చీ వేటలో కొత్త ఎత్తుగడ!

భాగ్యనగరంపై పట్టు సాధించేందుకు సర్కార్ వేస్తున్న 'విభజన' స్కెచ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఫిబ్రవరి 10, 2026తో జీహెచ్ఎంసీ గడువు ముగియనుండటంతో, నగరాన్ని మూడు లేదా నాలుగు కార్పొరేషన్లుగా విడగొట్టేందుకు రంగం సిద్ధమైంది. పరిపాలన సౌలభ్యం అనేది పైకి కనిపిస్తున్న నెపం మాత్రమే. 150 వార్డుల బలాన్ని ముక్కలు చేయడం ద్వారా ప్రతిపక్షాల పట్టును దెబ్బతీయడం, పాతబస్తీ శక్తుల ప్రాభవాన్ని తగ్గించి హైదరాబాద్ పీఠాన్ని హస్తగతం చేసుకోవడమే అధికార పార్టీ అసలు వ్యూహమని విశ్లేషకులు భావిస్తున్నారు.

'ఓటు బ్యాంకు' ముద్రకు చెల్లుచీటీ!

ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ ఓటర్ల తీరు గమనించదగ్గ మార్పుగా నిలవబోతోంది. దశాబ్దాలుగా ఒకే వర్గానికి 'గుడ్డిగా' మద్దతు ఇస్తారనే ముద్రను ఈసారి మైనారిటీలు చెరిపేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ముస్లిం యువత ఇప్పుడు భావోద్వేగాల కంటే 'అభివృద్ధి'కే ప్రాధాన్యత ఇస్తోంది. తమ వార్డుల్లో విద్య, వైద్యం, మౌలిక వసతుల గురించి నాయకులను నిలదీస్తున్నారు. 'ఓటు బ్యాంకు' రాజకీయాలకు స్వస్తి పలికి, తమ భవిష్యత్తును మార్చే వారికే మద్దతు ఇస్తామన్న మైనారిటీల చైతన్యం ఇప్పుడు ప్రధాన పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.

రిజర్వేషన్ల మాయాజాలం.. విపక్షాల ఆందోళన!

కులగణన సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయంపై పెద్ద ఎత్తున రగడ సాగుతోంది. వార్డుల వారీగా ఓటర్ల గణనలో భారీ అవకతవకలు జరిగాయని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. తమకు పట్టున్న వార్డులను కావాలనే ఎస్సీ, ఎస్టీ లేదా మహిళలకు రిజర్వ్ చేయడం ద్వారా గెలిచే గుర్రాలను రేసు నుండి తప్పించే కుట్ర జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ లెక్కల తేడాలు రేపు హైకోర్టు మెట్లు ఎక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

పట్టణ ఓటరు నాడి ఎటు?

అసెంబ్లీ ఎన్నికల్లో గట్టెక్కించిన 'ఆరు గ్యారంటీలు' మున్సిపల్ పోరులో ఫలితాన్ని ఇస్తాయా అన్నది అనుమానమే. ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకాలను ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుంటే.. పట్టణాల్లో పెరిగిన ఆస్తి పన్నులు, 15 నుంచి 20 శాతం పెరిగిన నీటి తీరువా చుక్కలు చూపిస్తున్నాయి. పెండింగ్‌లో ఉన్న 12 వేల కోట్ల రుణమాఫీ, పెన్షన్ల జాప్యాన్ని ప్రతిపక్షాలు అస్త్రాలుగా మలుచుకుంటున్నాయి. హామీల హరివిల్లుకు, పన్నుల భారానికి మధ్య సామాన్యుడు ఎటు మొగ్గుతాడనేది ఇప్పుడు ఆసక్తికరం.

ఓటరు మేల్కో.. రగడలో బలి కావద్దు!

మున్సిపల్ ఎన్నికలు అంటే నాయకుల జాతకాలు మారడం కాదు.. నీ వార్డు తలరాత మారడం. నాయకులు కండువాలు మార్చి తమ రాజకీయ భవిష్యత్తును భద్రం చేసుకుంటున్నారు. మరి సామాన్యుడి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సమస్యల సంగతేంటి. కులమతాల రంగులు పక్కన పెట్టి, అభివృద్ధిని ప్రశ్నించే స్థాయికి ప్రజలు రావాలి. ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీ గల అభ్యర్థులను ఎన్నుకోవడమే 'రాజకీయ రగడ'కు ఏకైక విరుగుడు. మేల్కొంటేనే మన గొంతు వినిపిస్తుంది.. లేదంటే మరో ఐదేళ్లూ బానిసత్వం తప్పదు.

**ఫిరోజ్ ఖాన్,**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

# మచ్చ పడకుండా

మైదానంలో ఆటలాడుతూ కింద పడొచ్చు. చర్మం గీసుకుపోయి, గాయం కావొచ్చు. ఇంట్లో కూరగాయలో, మరేదో కోస్తున్నప్పుడు పొరపా టున గాటు పడొచ్చు. పెద్దగా పట్టించుకోకుం డానే ఇవి మానిపోతాయి కూడా. కానీ అక్కడ మచ్చ పడుతుంది. వీటిని నివారించుకోవటం లేదా పెద్దగా కనిపించకుండా చూసుకోవట మెలా? గాయమైన తర్వాత మచ్చ పడటానికి కారణం చర్మం లోపలి పొర (డెర్మిస్) చీరుకుపోవటం. అక్కడ చర్మం మరమ్మతు కావటానికి శరీరం కొలాజెన్ పోచలను ఉత్పత్తి చేస్తుంది. ఇవి బాగానే గాయాన్ని మాన్పుతాయి గానీ చర్మం పూర్తిగా మునుపటిలా కుదురుకోదు. అసలు చర్మం కన్నా భిన్నంగానే ఉంటుంది. ఇదే మచ్చలకు దారితీస్తుంది. అయితే గాయమైన తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నామనేది మచ్చల తీవ్రత మీద ప్రభావం చూపుతుంది. వాపును తగ్గించుకో వటం, మరింత దెబ్బతినకుండా చూసుకోవటం ద్వారా మచ్చను తగ్గించుకునే అవకాశముంది.



**పొడిబారకుండా చూసుకోవటం...**

గాయాన్ని పొడిగా ఉంచితే త్వరగా మానుతుందని చిన్నప్పటి నుంచీ వింటూనే ఉంటాం. నిజానికి తేమగా ఉంచితేనే మేలు. తేమ మూలంగా గాయం పొడిబారకుండా ఉంటుంది, గట్టి పక్కు ఏర్పడుతుంది. ఇది కణజాలం ఎక్కువగా దెబ్బతినకుండా, మచ్చ గాఢంగా ఏర్పడకుండా కాపాడుతుంది. గాయాన్ని కప్పి ఉంచటం ఇన్‌ఫెక్షన్ తలెత్తకుండా కాపాడుతుంది కూడా.

**గాయాన్ని శుభ్రం చేయటం...**

గాయాన్ని మృదువైన సబ్బు, నీటితో శుభ్రం చేస్తే బ్యాక్టీరియా తొలగిపోతుంది. దీనికి మచ్చకు ఏంటీ సంబంధం? బ్యాక్టీరియా వాపును ప్రేరేపిస్తుంది. ఇది గాయం మానే ప్రక్రియను అస్తవ్యస్తం చేస్తుంది. ఫలితంగా మరింత గాఢంగా మచ్చ ఏర్పడుతుంది. ఇన్‌ఫెక్షన్ తలెత్తినా గాయం మానటం ఆలస్యమవుతుంది. ఇదీ మచ్చ ఎక్కువయ్యేలా చేస్తుంది. అక్కడ చర్మం పైకి లేచి బుడిపెగానూ మారొచ్చు.

**పక్కును తొలగించొద్దు..**

గాయం మీద కట్టే పక్కు చర్మానికి సహజ రక్షణగా నిలుస్తుంది. గాయం పూర్తిగా మానిన తర్వాత దానంతటదే ఊడి వస్తుంది. కాబట్టి వేళ్లు అక్కడికి పోనివ్వకుండా చూసుకోవాలి. దురద పెడుతుందనో, మరో కారణంతోనో గోకొద్దు. పక్కును తొలగిస్తే గాయం త్వరగా మానదు. మచ్చ పెద్దగా పడుతుంది.

**ఎక్కువగా కదపొద్దు..**

గాయమైన చోటును కదపకుండా స్థిరంగా ఉంచాలి. అప్పుడు గాయానికి రెండు వైపులా చర్మం అంచులు సరిగ్గా అతుక్కుంటాయి. మచ్చ పెద్దగా పడదు. అదేపనిగా కదిపితే మాత్రం చీలిక పెద్దగా అయ్యి, మందంగా మచ్చ పడే అవకాశముంది.

**మాయిశ్చరైజర్‌తో మర్దన..**

మచ్చ పడిన చోట కొద్దిసేపు మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవటమూ మేలే. గాయం పూర్తిగా మానిన ఏడాది లోపు దీంతో మంచి ఫలితం కనిపిస్తుంది. మందంగా మారే అవకాశం గల మచ్చ కణజాలాన్ని ఇది విఛిన్నం చేస్తుంది.

**ఎండ తగలనీయొద్దు..**


సూర్యరశ్మిలోని అతినీలలోహిత కిరణాలు వర?ద్రవ్యాన్ని పెంచటం ద్వారా మచ్చలు స్పష్టంగా కనిపించేలా చేస్తాయి. ఈ కిరణాలు కొలాజెన్‌నూ దెబ్బతీస్తాయి. గాయాలు నయమయ్యే ప్రక్రియ కూడా నెమ్మదిస్తుంది. ఇదీ మచ్చలు తీవ్రం కావటానికి దారితీస్తుంది. మచ్చల మీద సన్‌స్క్రీన్ రాసుకోవటం లేదా ఎండ పడకుండా చూసుకుంటే అవి తక్కువగా కనిపించే అవకాశముంది.

అవని

## అసలు యాంటీ ఆక్సిడెంట్లు అంటే ఏమిటి..?

### వీటి వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయి..?

సాధారణంగా మనం పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకుంటూ ఉంటాం. చక్కని ఆహారం మన ఆరోగ్యానికి ఎంతో అవసరమనే విషయం మనందరికీ తెలిసిందే. మన శరీరానికి అవసర మయ్యే వాటిల్లో యాంటీ ఆక్సిడెం ట్లు కూడా ఒకటి. యాంటీఆక్సి డెంట్లు శరీరంలో హానికరమైన ఫ్రీ రాడికల్స్ తో పోరాడే అణువులు. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌ను తటస్థీకరి స్తాయి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మనల్ని దీరెకాలిక అనారో గ్య సమస్యల బారిన పడకుండా కాపాడతాయి. మన మొత్తం శరీర ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. అనేక మొక్క ఆధారిత ఆహారాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. విటమిన్ ఎ, సి, ఇ, సెలినీయం, ఫ్లేవనాయిడ్స్, ఫ్లేవోన్లు, ఫైటో కెమికల్స్ అన్నీ కూడా సాధా రణ యాంటీ ఆక్సిడెంట్లల్లో ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెం ట్లను తీసుకోవడం వల్ల మన శరీరానికి అనేక విధాలుగా మేలు కలుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే ప్రయోజనాల గురించి వైద్యులు వివరిస్తున్నారు.




**చర్మ ఆరోగ్యానికి...**

వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో యాంటీ ఆక్సిడెంట్లు మనకు ఎంతో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల యూవీ కిరణాల నుండి, కాలుష్యం నుండి కూడా చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉంటాయి. మొత్తం చర్మ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలు దెబ్బతినకుండా రక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీరెకాలిక అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తనాళాల పనితీరు మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల కలిగే ఆక్సీకరణను, రక్తపోటును తగ్గించడంలో కూడా యాంటీ ఆక్సిడెంట్లు మనకు దోహదపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు చక్కని గుండె ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయి.



**జ్ఞాపకశక్తికి...**

యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల వయసు పైబడడం వల్ల వచ్చే అభిజ్ఞా క్షీణత తగ్గుతుంది. అల్జీమర్స్ వంటి సమస్యల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. విటమిన్ సి, ఇ వంటి ఆహారాలను, యాంటీ ఆక్సిడెంట్లను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ ల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. శరీరానికి ఇన్ఫెక్షన్ లకు వ్యతిరేకంగా పోరాడే శక్తి పెరుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయసు పైబడడం వల్ల వచ్చేకంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

**బరువు తగ్గేందుకు...** కూరగాయలు, పండ్లు ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ తో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అలాగే వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది.

ఇలా అనేక విధాలుగా యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరానికి మేలు చేస్తాయి. వీటిని తీసు కోవడం వల్ల మొత్తం శరీర ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. బెర్రీస్, కాఫీ, గ్రీన్ టీ, డార్క్ చాక్లెట్, బెల్ పెప్పర్ వంటి వాటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. అలాగే నారింజ, బొప్పాయి, దానిమ్మ, వివిధ రకాల ఆకుకూరలు కూడా యాంటీ ఆక్సిడెంట్లను ఎక్కువగా కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది.

## మద్యం కొంచెమైనా చేటే


తక్కువ మొత్తంలో మద్యం తాగినా నోటి క్యాన్సర్ ముప్పు పెరుగుతుండటం గమనార్హం. రోజుకు బీరు నుంచి 2 గ్రాములు.. విస్కీ లేదా వోడ్కా నుంచి 9 గ్రాములు (సుమారు ఒక గ్లాసు) ఆల్కహాల్ తీసుకున్నా ప్రమాదం పొంచి ఉంటోంది. మద్యానికి సురక్షిత రకం, పరిమితంటూ ఏదీ లేదు. రోజుకు కొద్దిగా బీరు తాగినా నోటి క్యాన్సర్ ముప్పు పెరుగుతున్నట్లు టాటా మెమోరియల్ సెంటర్‌కు చెందిన క్యాన్సర్ విభాగం పరిశోధనలో తేలింది మరి. బీరు అసలే తాగనివారితో పోలిస్తే- రోజుకు సగటున 2 గ్రాముల ఆల్కహాలు లభించేంత బీరు తాగినా నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం 59% ఎక్కువగా ఉంటున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఎంత ఎక్కువగా మద్యం తాగితే అంత ఎక్కువగా నోటి క్యాన్సర్ ముప్పు పెరుగుతుండటం గమనార్హం. బుగ్గల లోపల జిగురుపొరలో తలెత్తే క్యాన్సర్‌కూ మద్యం వాడకానికీ మధ్య సంబంధాన్ని గుర్తించటానికి మనదేశంలో చేపట్టిన అతిపెద్ద అధ్యయనం ఇదే. మనదగ్గర ఏటా కొత్తగా 1.40 లక్షల నోటి క్యాన్సర్ కేసులు నమోదవుతుండగా.. 80వేల మరణాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనం కళ్లు తెరవాలని సూచిస్తోంది. నియంత్రించని, స్థానికంగా తయారైన మద్య పానీయాల్లో ఇథనాల్ మోతాదు చాలా ఎక్కువగా ఉంటున్నట్టు, వీటితో నోటి క్యాన్సర్ ముప్పు మరింత పెరుగుతున్నట్టూ పరిశోధకులు గుర్తించారు. నియంత్రణలో ఉన్న మద్యం తాగేవారికి 72% ముప్పు పొంచి ఉంటే.. స్థానిక మద్యాలతో ఇది 87 శాతానికి ఎగబాకుతోందని వివరిస్తున్నారు. మద్యానికి పొగాకు కూడా కలిస్తే అగ్నికి ఆజ్యం పోసినట్టే. ఎన్నడూ మద్యం తాగని, పొగాకు నమలని వారితో పోలిస్తే రోజుకు ఒక గ్లాసు కన్నా ఎక్కువ ఆల్కహాల్ తీసుకునేవారికి, పొగాకు నమిలేవారికి నోటి క్యాన్సర్ ముప్పు దాదాపు ఐదు రెట్లు అధికం. పొగాకు నమలటం వల్ల 200%, మద్యం తాగటంతో నోటి క్యాన్సర్ ముప్పు 76% ఎక్కువవుతుండగా..

ఇవి రెండూ కలిస్తే 346% వరకూ ముప్పు పెరుగుతుండటం ఆందోళనకరం. మనదేశంలో నమోదయ్యే నోటి క్యాన్సర్లలో 62% కేసులకు ఈ రెండే కారణమవు తున్నాయి. నోటి క్యాన్సర్ ముదిరినవారిలో 57% మంది తొలి ఐదేళ్లలోనే మరణిస్తున్నారు. అందువల్ల దీన్ని నివారించుకోదగిన కారకాలను గుర్తించి, వాటికి దూరంగా ఉండటానికి ప్రాధాన్యం పెరుగుతోంది.

మార్కెట్

## నిరర్థక ఆస్తులు మరింతగా తగ్గుతాయ్: ఆర్‌బీఐ

దేశ ఆర్థిక వ్యవస్థ వేగవంత వృద్ధిని నమోదు చేస్తోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. దేశీయంగా బలమైన గిరాకీ పరిస్థితులు, తక్కువ స్థాయిలో ద్రవ్యోల్బణం, బ్యాంకుల బ్యాలెన్స్‌షీట్లు పటిష'ంగా ఉండటం ఇందుకు తోడ్పడుతున్నాయని, 'ఆర్థిక స్థిరత్వంపై విడుదల చేసిన అర్థ సంవత్సర నివేదిక'లో ఆర్‌బీఐ పేర్కొంది. బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి మున్ముందు మరింత మెరుగవుతుందని వెల్లడించింది. 2025 సెప్టెంబరు చివరికి 46 బ్యాంకుల జీఎన్‌పీఏ నిష్పత్తి దశాబ్దాల కనిష'మైన 2.1 శాతంగా ఉందని, 2027 మార్చికి ఇది 1.9 శాతానికి తగ్గుతుందని పేర్కొంది. సాధారణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, ఈ అంచనా వేసినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఒకవేళ ఏదేని ప్రతికూల పరిణామాలు చోటుచేసుకుంటే జీఎన్‌పీఏ నిష్పత్తి 3.2- 4.2 శాతానికి పెరిగే అవకాశమూ ఉందని తెలిపింది. మూలధన నిష్పత్తిలోనూ పటిష'ంగా..: మూలధన నిల్వల విషయంలో బ్యాంకులు పటిష'ంగా ఉన్నాయని ఆర్‌బీఐ తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబరు నాటికి ప్రభుత్వ రంగ బ్యాంకుల కనీస మూలధన నిష్పత్తి 16 శాతంగా, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో 18.1 శాతంగా ఉందని వెల్లడించింది. ఆర్థికవ్యవస్థ పరంగా ఏవైనా ప్రతికూలతలు చోటుచేసుకున్నా, తట్టుకునే స్థాయిలో బ్యాంకులు ఉన్నాయనే విషయాన్ని ఇది తెలియజేస్తోంది. 46 బ్యాంకుల కనీస మూలధన నిష్పత్తి 2025 సెప్టెంబరులో 17.1% కాగా.. 2027 మార్చికి 16.8 శాతానికి తగ్గే అవకాశం ఉందని వివరించింది. బ్యాంకుల మొత్తం రుణాల్లో, పెద్ద రుణ గ్రహీతల వాటా 44% వద్ద స్థిరంగా ఉన్నప్పటికీ.. స్థూల నిరర్థక ఆస్తుల్లో వీరి వాటా గత కొన్నేళ్లుగా గణనీయంగా తగ్గి 2025 సెప్టెంబరు నాటికి 33.8 శాతానికి తగ్గినట్లు నివేదిక తెలిపింది. బ్యాంకులకు కీలకమైన నికర వడ్డీ ఆదాయంలో వృద్ధి గణనీయంగా తగ్గి 2025 సెప్టెంబరులో 2.3 శాతంగా నమోదైనట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. దివాలా పరిష్కార ప్రక్రియలో రూ.4 లక్షల కోట్ల వసూలు.. 2025 సెప్టెంబరు వరకు దివాలా పరిష్కార ప్రక్రియ కింద, రుణ సంస్థలకు రూ.4 లక్షల కోట్ల బకాయిలు వసూలైనట్లు ఆర్‌బీఐ తెలిపింది. లిక్విడేషన్ విలువలో ఇది సుమారు 170.1% కాగా.. సహేతుక విలువ (ఫెయిర్ వ్యాల్యూ)లో 93.9 శాతమని వెల్లడించింది. కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు 2016 డిసెంబరులో అమల్లోకి వచ్చాయి. అప్పటినుంచి 2025 సెప్టెంబరు 30 వరకు దివాలా పరిష్కార ప్రక్రియ కోసం మొత్తంగా 8,659 దరఖాస్తులకు అనుమతినివ్వగా.. ఇందులో 6,761 కేసులు (78.1%) పూర్తయ్యాయి. దివాలా స్మృతి అమల్లోకి వచ్చినప్పటి నుంచి మొత్తంగా 3,865 కార్పొరేట్ రుణగ్రహీతలు, దివాలా పరిష్కార ప్రక్రియ ద్వారా ఒత్తిడి రుణాల సమస్య నుంచి బయటపడ్డారు. 2025 ఏప్రిల్- సెప్టెంబరులో ఈ సంఖ్య 187గా ఉంది.



## అటెన్షన్ ప్లీజ్.. నేటి నుంచే ఈ మార్పులు




కొత్త ఏడాది ప్రారంభం నుంచే మనల్ని ప్రభావితం చేసే కొన్ని కీలక ఆర్థిక, విధాన పరమైన మార్పులు అమల్లోకి వస్తున్నాయి. బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, పన్ను చెల్లింపులతో పాటు ఇలా పలు విభాగాల్లో కొత్త నిబంధనలు గురువారమే అమల్లోకి వస్తున్నాయి. ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం యూపీఐ లావాదేవీలపై పర్యవేక్షణ పెంచనుంది. దీంతోపాటు వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్ వంటి మెసేజింగ్ యాప్‌ల కోసం సిమ్ వెరిఫికేషన్ నిబంధనలను కఠినతరం చేసింది.

**మోసపూరిత కార్యకలాపాలకు చెక్ పెట్టడమే దీని లక్ష్యం.**

**క్రెడిట్ కార్డులు..** ప్రముఖ బ్యాంకులు తమ క్రెడిట్, డెబిట్ కార్డు నిబంధనలను సవరించనున్నాయి. ఎస్‌బీఐ కార్డు జనవరి 10 నుంచి కొత్త డొమెస్టిక్ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్‌ను ప్రారంభిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డెబిట్ కార్డు వినియోగదారుల కోసం ఖర్చుల పరిమితి ఆధారంగా వోచర్ పద్ధతిని ప్రవేశ పెడుతోంది. ఐసీఐసీఐ బ్యాంక్ ఆన్‌లైన్ గేమింగ్ లావాదేవీలు, బుక్‌మైషో ద్వారా లభించే రివార్డు పాయింట్ల నిబంధనలను మార్చుతోంది. రవాణా సంబంధిత లావాదేవీలు ఒక పరిమితి దాటితే 1% అదనపు రుసుము వసూలు చేయనుంది. 2026లో రానున్న కీలకమైన మార్పు.. దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో 'కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025' వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. పన్ను చట్టాన్ని మరింత సులభతరం చేయడమే దీని లక్ష్యం.

**వీటికీ స్టార్లు ఉండాల్సిందే**

జనవరి 1 నుంచి రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్లు, ఎల్‌పీజీ గ్యాస్ స్టవ్‌లు, కూలింగ్ టవర్లు, చిల్లర్లకు ఇంధన వినియోగ సామర్థ్యం (ఎనర్జీ ఎఫిషియెన్సీ) స్టార్ లేబుళ్లను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ కొత్త నిబంధనలు డీప్ ఫ్రీజర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ ఇన్వర్టర్లకూ వర్తిస్తాయి. గతంలో ఈ స్టార్ లేబుల్ ఫ్రాస్ట్-ఫ్రీ రెఫ్రిజిరేటర్లు, డీప్ ఫ్రీజర్లు, కార్నర్ ఏసీ తదితరాలకు ఐఛికంగా ఉండేది. ఇప్పటికే రూమ్ ఏసీలు, సీలింగ్ ఫ్యాన్లు, ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, వాషింగ్ మెషీన్ తదితరాలకు స్టార్ లేబుల్ తప్పనిసరి. వీటికి ఇకపైనా ఇది కొనసాగుతుంది. వీటిని మరింత శక్తిమంతంగా మార్చేందుకు ప్రస్తుత నిబంధనలను కొన్నింటిని ప్రభుత్వం మార్చింది.

**క్రెడిట్ స్కోరు అప్‌డేట్‌కు ప్రతివారం వివరాలు**

సాధారణంగా క్రెడిట్ బ్యూరోలు ప్రతి 15 రోజులకు ఒకసారి రుణగ్రహీతలు, క్రెడిట్‌కార్డుదారుల వివరాలను అప్‌డేట్ చేసేవి. ఇప్పుడు ఈ గడువు వారానికి మారింది. దీనివల్ల రుణ వాయిదా చెల్లించలేకపోతే, మీ క్రెడిట్ స్కోరుపై వెంటనే ప్రభావం పడుతుంది. ఇదే సమయంలో క్రమం తప్పకుండా చెల్లిస్తున్న వారికి, మంచి క్రెడిట్‌స్కోరుతో పాటు తక్కువ వడ్డీకే రుణాలు లభించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు క్రెడిట్‌స్కోర్ ఆధారంగా వడ్డీ రేట్లను సవరించే దిశగా చర్యలు చేపట్టాయి. ఆధార్ అనుసంధానించని పాన్ చెల్లదు శాశ్వత ఖాతా సంఖ్య (పాన్), ఆధార్ కార్డును అనుసంధానించడం ఇప్పటికే పూర్తవ్వాల్సి ఉంది. బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలను పొందేందుకు ఈ రెండూ అనుసంధానం కావాల్సిందే. ఈ ప్రక్రియ పూర్తికాకపోతే.. మీ ఆర్థిక ఖాతాలు నిలిపివేయడమే కాకుండా, ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందేందుకూ అవకాశం ఉండదు. ఈ రెండూ అనుసంధానం కాని, పాన్ కార్డులు ఇక నుంచీ చెల్లవు.

**కార్ల ధరలు పెరుగుతున్నాయ్**

తయారీ ఖర్చులు పెరగడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణించిన నేపథ్యంలో, కార్ల ధరలను జనవరి 1 నుంచి పెంచుతున్నట్లు పలు కంపెనీలు ప్రకటించాయి అన్ని మోడళ్ల ధరలను 0.6% వరకు పెంచుతున్నట్లు హ్యుందాయ్ మోటార్ ఇండియా తెలిపింది. రెనో ఇండియా 2%, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ 2%, మెర్సిడెస్ బెంజ్ 2%, నిస్సాన్ 3%, బీఎండబ్ల్యూ 3% వరకు ధరలు పెంచుతున్నట్లు తెలిపాయి. ధరలు పెంచుతామని టాటా మోటార్స్, హెూండా, బీవైడీ కూడా ప్రకటించాయి.

**ఆదాయపు పన్ను రిటర్నులు..**

పన్ను చెల్లింపుదారులకు కొత్త ఐటీఆర్ ఫారాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ ఫారాల్లో బ్యాంకింగ్ లావాదేవీలు, ఖర్చుల వివరాలు ముందుగానే భర్తీ చేసి ఉంటాయి. దీనివల్ల రిటర్నుల దాఖలు మరింత సులభం కానుంది. అయితే సునిశిత పరిశీలనకు దారి తీస్తుంది. కాబట్టి, రిటర్నుల సమర్పణలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలి.

**ఏసీల ధరలు 10%.. ఫ్రిజ్‌ల ధరలు 5% పెరుగుతాయ్**

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) నూతన ప్రమాణాల ప్రకారం తయారయ్యే ఏసీల ధరలు 10% వరకు, రిఫ్రిజరేటర్ల ధరలు 5% వరకు జనవరి 1 నుంచి పెరగనున్నాయి. ప్రస్తుతం 5 స్టార్ రేటింగ్ పొందినవి, నూతన ప్రమాణాల ప్రకారం 4 స్టార్‌కు, ఇప్పటివరకు 4 స్టార్‌గా ఉన్నవి 3 స్టార్‌కు, ప్రస్తుతం 3 స్టార్‌గా ఉన్నవి 2స్టార్‌కు పరిమితమవుతాయి.

## సిగరెట్, పాన్ మసాలాపై 40% జీఎస్టీ.. ఫిబ్రవరి 1 నుంచి వర్తింపు



పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై సెస్సు విధిస్తూ కేంద్రం నిర?యం తీసుకున్న సంగతి తెలిసిందే. అది ఫిబ్రవరి 1 నుంచి వర్తించనుందని తాజాగా నోటిఫికేషన్ ఇచ్చింది. పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై 40 శాతం.. బీడీలపై 18 శాతం కేంద్రం జీఎస్టీ విధించింది ఈ పన్నుతో పాటు పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్ పెంపు, పొగాకుతో పాటు సంబంధిత ఉత్పత్తులకు ఎక్సైజ్ సుంకం వేసింది. ఇవన్నీ ఫిబ్రవరి ఒకటో తారీఖు నుంచి అమలవుతాయి. పాన్ మసాలా తయారీపై ఆరోగ్య, జాతీయ భద్రత సెస్, పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ విధించేలా రెండు బిల్లులను పార్లమెంట్ డిసెంబర్‌లో ఆమోదించింది. 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు-2025' బిల్లును ఆమోదించిన సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ మాట్లాడుతూ.. 'పాన్‌మసాలపై ఇప్పటికే 40శాతం జీఎస్టీ విధిస్తున్నారు. దీనికి సెస్ అదనం. తయారీ కేంద్రాల ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి సెస్ చెల్లించాల్సి ఉంటుంది. ఇలా సమకూరే నిధులను జాతీయ భద్రత బలోపేతానికి, ప్రజారోగ్యం కోసం ఖర్చు చేయనున్నాం" అని వెల్లడించారు.

**నష్టాల్లోకి ఐటీసీ షేర్లు ..** కేంద్రం నోటిఫికేషన్‌తో సిగరెట్ కంపెనీలైన ఐటీసీ, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ఫిబ్రవరి ఒకటి నుంచి ఆ ఉత్పత్తుల ధరలు పెరగనుండటంతో అమ్మకాలు తగ్గనున్నాయనే అంచనాల నేపథ్యంలో ఈ స్టాక్స్ నష్టపోయాయి. బీఎస్‌ఈలో ఐటీసీ షేరు ధర 52 వారాల కనిష'నికి పడిపోయింది. ఫిలిప్స్ షేరు 10 శాతం కుంగింది.

## తాజ్ జీవీకే నుంచి టాటా నిష్క్రమణ

ఆతిథ్య రంగంలో దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ఒక ప్రతిష'త్మక భాగస్వామ్యానికి తెరపడింది. టాటా గ్రూపునకు చెందిన ఇండియన్ హెూటల్స్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సీఎల్).. తాజ్ జీవీకే హెూటల్స్ అండ్ రిసార్ట్స్ ఉమ్మడి భాగస్వామ్యం నుంచి పూర్తిగా తప్పుకుంది. తాజ్ జేవీకేలో తనకున్న 25.52% వాటాను ప్రమోటర్ గ్రూపునకు చెందిన షాలినీ భూపాల్‌కు విక్రయించినట్లు ఐహెచ్‌సీఎల్ వెల్లడించింది. లావాదేవీ ఇలా: 1.60 కోట్ల షేర్లను, ఒక్కోటి రూ.370 ధరతో, మొత్తం రూ.592 కోట్లకు ఐహెచ్‌సీఎల్ విక్రయించింది. ఫలితంగా తాజ్ జేవీకేలో జీవీకే-భూపాల్ కుటుంబ వాటా 49 శాతం నుంచి 74.99 శాతానికి పెరిగి, సంస్థపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు లభించాయి. బోర్డులోని ఐహెచ్‌సీఎల్ నామినేటెడ్ డైరెక్టర్లందరూ తమ పదవులకు రాజీనామా చేశారు. 2011 నాటి షేర్‌హెూల్డర్స్, 2007నాటి ట్రేడ్‌మార్క్ లైసెన్స్ ఒప్పందాలూ రద్దయ్యాయి. సంస్థ పేరు నుంచి 'తాజ్'ను తొలగించే అవకాశం: యాజమాన్య మార్పిడి నేపథ్యంలో సంస్థ తన కార్పొరేట్ పేరు నుంచి తాజ్ అనే పదాన్ని తొలగించి, కొత్త పేరు స్వీకరించే ప్రక్రియను ప్రారంభించింది. గతంలో చేసుకున్న హెూటల్ నిర్వహణ ఒప్పందాలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయి. అంటే, ప్రస్తుతానికి తాజ్ కృష్ణా?, తాజ్ డెక్కన్ వంటి హెూటళ్లు పాత బ్రాండ్ పేర్లతోనే కార్యకలాపాలు సాగిస్తాయి. ఐహెచ్‌సీఎల్ ఇకపై కేవలం నిర్వహణ భాగస్వామిగా మాత్రమే సేవలను అందించనుంది. ఇది టాటా గ్రూపు అనుసరిస్తున్న 'క్యాపిటల్ లైట్' (ఆస్తులపై పెట్టుబడి తగ్గించి, సేవలపై దృష్టి పెట్టడం) వ్యూహంలో భాగమని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ట స్టాక్‌మార్కెట్లో జరిగిన కీలక లావాదేవీల్లో ప్రమోటర్ గ్రూపునకు చెందిన స్టార్‌లైట్ ట్రస్ట్ (12.5 లక్షల షేర్లు), మూన్‌లైట్ ట్రస్టు (12.5 లక్షల షేర్లు) తమకున్న సుమారు 3.98% వాటాకు సమానమైన 25 లక్షల షేర్లను, ఓపెన్ మార్కెట్లో ఒక్కో షేరు రూ.420.34 చొప్పున.. మొత్తం రూ.105 కోట్లకు విక్రయించాయి. వీటిలో అధిక భాగాన్ని ప్రముఖ మ్యూచువల్ ఫండ్ సంస్థ నిప్పన్ ఇండియా కైవసం చేసుకుంది. నిప్పన్ ఇండియా తన ఏఐఎఫ్ పథకం ద్వారా సుమారు 15.2లక్షల షేర్లను




(2.4% వాటా) కొనుగోలు చేసింది. రానున్న కాలంలో బెంగళూరులోని యలహంక వద్ద నిర్మిస్తున్న కొత్త హెూటల్‌తో కలిపి తన సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాలని జీవీకే గ్రూపు భావిస్తోంది.

## రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రారంభించిన కలెక్టర్



**వికారాబాద్, జనవరి 1(నినాదం):** వికారాబాద్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను జనవరి 1 నుండి 31 వరకు జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గురువారం రోడ్డు భద్రత మసో త్సవాలను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతుల మీదుగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి రవాణా శాఖ ప్రచార రథాన్ని, భద్రతకు సంబంధించిన కరపత్రాలను, గోడపత్రికను ఆవిష్కరించారు. జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, ఆర్టీఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ జిల్లా రవాణాశాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**వికారాబాద్, జనవరి 1(నినాదం):** జిల్లా ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు బుధవారం అర్థ రాత్రి నుండి గురువారం రాత్రి వరకు నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేకులు కట్ చేసి వేడుకలను జరుపున్నారు. భక్తులు ఆలయాలకు వెళ్ళి పూజలు చేశారు. క్రైస్తవ్యులు ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక పార్థనలు చేశారు. ఆసక్తి గలవారు ప్రత్యేకంగా నూతన సంవత్సరం రంగవల్లు దిద్ది అభిరుచిని చాటుకున్నారు. జిల్లా కలెక్టర్ వినతి మేరకు పూల బొకేలు, శాలువాలు కాకుండా పేద విద్యార్థులకు అవసరమైయ్యే నోట్ పుస్తకాలు, పెన్నులు తదితర సామాగ్రానిని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యం లో అదనపు ఎస్పీ రాములు నాయక్, అధికారుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వ హించారు. ఈ సందరరేగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 2025 కు సంబంధించిన శాంతి భద్రతల పరిరక్షణ పై సమీక్ష జరిపారు. విధి నిర్వహణలో బాధ్యత యుతంగా పనిచేసిన వారిని ఎస్పీ అభినధించారు. ఇదిలా ఉండగా డ్రంక్ అండ్ డ్రైవ్ పై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ప్రమాదాలను నివారించగలిగారు. అదే విధంగా వేడుకలను శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలని పోలీసులు చేసిన హెచ్చరికలను కొందరు పాటించినప్పటికి కొన్ని ప్రయివేట్ రిసార్ట్స్ లలో ఎప్పటికి లాగే వేడుకలను ఆరాటంగా జరుపుకున్నారానేది సమాచారం. ఏది ఏమైనప్పటికి నూతన సంవత్సరం అంతా మంచి జరగాలని కోరుకుందాం.

### సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన
## వజ్రేష్ యాదవ్, కొలను హనుమంత రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, జనవరి 1 (నినాదం) :** నూతన ఆంగ్ల సంవత్సరం 2026 సందరరేగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూనా శ్రీశైలం గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 1 (నినాదం) :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనగా నిర్వహించుకున్నారు పి వి ఎన్ కలని కార్పొరేటర్ ఆఫీసు దగ్గర డివిజన్ కార్పొరేటర్ వైఎప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు డివిజన్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, ఈ సందరరేగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్పొరేటర్ పుట్టినరోజు సందరరేగా సుమారు 30 మంది వికలాంగులకు దుప్పట్లు అందించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి,సీనియర్ నాయకులు బాబు సత్యనారాయణ, సంపత్, వేముల శ్రీనివాస్ శంకర్, బ్రహ్మయ్య రాము, సచిన్ ఉపేందర్, సోమయ్య ,వాజిద్ అలీ , ఆరిఫ్, సలీం , రోజా, క ృష?వేణి, పద్మ ,మోయిన్, మజీద్ రామక ృష?, కిషోర్, , రత్న భూషణ్, ఆంథోనీ, , హరికిషన్ రాహుల్, అత్తర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్, శాంతాబాయి నాగమణి, రేవతి తదితరులు పాల్గొన్నారు

## మైసిగండి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మహేశ్వరం, జనవరి 1 (నినాదం) :** మైసిగండి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ఈ2026 కొత్త సంవత్సరం మీ జీవితాల్లో వెలుగులు నింపాలి సరికొత్త విజయాలను అందించాలి..ప్రతి ఒక్కరు సంతోషంతో గడపాలి ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని పంచాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మైసిగండి సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, డిప్యూటీ సర్పంచ్ హిరా సింగ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్, చేగురి వెంకటేష్, మాజీ సర్పంచ్ తులసిరామ్ నాయక్, బాలరాజు గౌడ్, మాజీ వార్డు సభ్యులు తుల సిరామ్, మదన్ గ్రామ ప్రజలు భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగాగణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస్ రామానుజన్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 1( నినాదం) :** గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని డిసెంబర్ నెలలో ఓల్డ్ అల్వాల్ లోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో జరిగిన "టాలెంట్ టెస్ట్" ఫలితాలను ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ప్రకటించి ఉత్తమ ప్రతిభ చూపిన విజేతలకు మెమొంతోలతో పాటు నగదు పురస్కారాలను అందచేశారు. నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నివహించ్చారు.ఈ సందరరేగా విద్యార్థులనుద్దేశించి చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ చిన్న నాటి నుండే గణిత శాస్త్రం పట్ల మక్కువ పెంచకుని నూతన ఒరవడికి నాంది పలికారని, వారు చేసిన సేవలు చారిత్రాత్మకమైనవి అని నేటికీ కూడా నిషా?తులైన గణిత శాస్త్రవేత్తలు కూడా వారు రూపొందించిన సూత్రాలకు పరిష్కారం తెలప లేకపోతున్నారని చెప్పారు. విద్యార్థులందరూ కూడా గణిత శాస్త్రం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పోటీ పరీక్షలలో కానీ, అనేక రకాల పరీక్షలలో గణితం ప్రభావం చూపుతుంది పేర్కొన్నారు. కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్, వివిధ పాఠశాలల యాజమాన్యాలు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**మహేశ్వరం, జనవరి 1 (నినాదం) :** తెలంగాణ మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారిని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను నూతన సంవత్సరం సందరరేగా మర్యాదపూర్వకంగా కలిసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ బిఆర్ఎస్ నాయకులు కడ్తాల్ మండల కేంద్రం లోని టిఆర్ఎస్ నాయకులు కడ్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాక ృష? మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్. నూతన సంవత్సరం సందరరేగా ఈరోజు తెలంగాణ మాజీ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. అలాగే రాబోవు జెడ్పిటిసి. ఎంపిటిసి. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యచరణ పై



చర్చించడం జరిగింది. జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ విజయం కోసం ఒక సైనికుల ముందుకు వెళ్లాలని ఆ ఎన్నికల్లో భారీ విజయం సాధించి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి కానుకగా అందించాలని చర్చించడం జరిగింది. ఇట్టి



కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్. వార్డు సభ్యులు రవి నాయక్. నాయకులు మహేష్ సంతోష్ జగన్ అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సాయిబాబ మందిరంలో ప్రత్యేక పూజలు



**మహేశ్వరం జనవరి 1 (నినాదం) :** నూతన సంవత్సరం సందరరేగా చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ నూతన అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ దంపతులు. దిల్సుఖ్ నగర్ లోని శ్రీ షిరిడి సాయిబాబా దర్శించుకుని కొత్త ఏడాదిలో మంచి జరగాలని కోరుకుంటూ కుటుంబస మేతంగా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో సుఖ సంతోషాలతో అభివ ృద్ధి చెందాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కిరణ్ గుప్తా దీపక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

### ఆంగ్ల నూతన సంవత్సరంలో భక్తులతో కిటకిట లాడిన ఆలయాలు



**అల్వాల్, జనవరి 1 (నినాదం) :** ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి. శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయంలో ఉదయం నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేశారు. అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, ఆలయ ఈవో మఠం వీరేశం ,వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, స్వామి, రాజు ,వెంకటరామిరెడ్డి, శివరామక ృష?, బాలక ృష? తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ ఆరోగ్యాన్ని, జీవన ప్రమాణాన్ని పెంపొందిస్తాయి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 1 (నినాదం) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద డిసెంబర్ 27,28 లో కరీంనగర్లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ కాంపిటీషన్ లో సత్తా చాటిన మేడ్చల్ జిల్లాకు చెందిన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ సభ్యుల బ ృందం అధ్యక్షులు, వెటరన్ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా మర్రి లక్ష్మణ్ రెడ్డి



కరీంనగర్ లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ కాంపిటీషన్ లోని వాకింగ్, రన్నింగ్, జావలిన్ త్రో, లాంగ్ జంప్, హై జంప్ వంటి భాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను పరిచయం చేయగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అథ్లెటిక్స్ మనలోని మానసిక ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు శారీరకధ ృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రత్నకుమార్, శ్రీలక్ష్మి, లక్ష్మణ్ రావు, కోశాధికారి డి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మారోజు వీరన్న జయంతి వేడుకలు

### విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు రమేష్ బాబు

**జవహర్‌నగర్, జనవరి1 (నినాదం):** కుల వర్గ పోరాట సిద్ధాంతకర్త దళిత బహుజన రాజ్యాధికార దిక్సూచి తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపకుడు మారోజు వీరన్న 64వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు మారోజు రమేష్ బాబు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం కర్విరాల కొత్తగూడెం లో కులవర్గ పోరాట సిద్ధాంతకర్త, దళిత బహుజన రాజ్యాధికార దిక్సూచి, తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపికుడు, మారోజు వీరన్న 64వ జయంతిని ఘనంగా నిర్వహించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి చీఫ్ మారోజు సోమాచారి హాజరై మాట్లాడుతూ ఆయన కలలుగన్న సామాజిక తెలంగాణలో భాగమైన బీసీల రాజ్యాధికారానికి అందరూ నడుం బిగించాలని అన్నారు. విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మారోజు రమేష్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపికుడు, సామాజిక తెలంగాణ ఆకాంక్షించిన ఆ మహనీయుని విగ్రహాన్ని ట్యాంకుబండ్ పై ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మారోజు వీరన్న అన్నగారి బిడ్డ మారోజు స ృజన మాట్లాడుతూ, మారోజు వీరన్న ఆలోచన పూలే అంబేద్కర్ ఆశయాల



వెలుగులో కొనసాగించాలని ప్రజాసంఘాలు కుల సంఘాలు వారి హక్కుల కోసం నడుం బిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన సభ రాష్ట్ర నాయకులు వెంకట్ యాదవ్ విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు తాటికొండ సత్యనారాయణ చారి, సీనియర్ నాయకులు కామ్రేడ్ అనంతోజు వెంకన్న. మారోజు వీరన్న అన్న బిడ్డ పగుడోజు సుమ, సామాజిక న్యాయవేదిక అధ్యక్షులు గట్ల రాజన్న, సి పి ఎస్ ఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మాట్ల పల్లిలింగయ్య, కొత్తగూడెం గ్రామ సర్పంచ్ మేడ్జుల రమేష్, వీరన్న అభిమానులు ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంట సంతోషమే నా లక్ష్యం

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మైసిగండి గ్రామ సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్

**మహేశ్వరం, జనవరి1 (నినాదం):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మైసిగండి గ్రామ సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్ గ్రామ ప్రజలందరికీ హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమ ృద్ధిని అందించాలని ఆమె ఆకాంక్షించారు.గత సంవత్సరం ఎదురైన కష్టాలు, సవాళ్లను వెనక్కి నెట్టి, నూతన ఆశయాలు, నూతన సంకల్పాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదని ఆమె అన్నారు. గ్రామాభివ ృద్ధి అనేది ఒక్కరి వల్ల సాధ్యం కాదని, ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతోనే ప్రశాంతి నగరాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మహిళలు స్వావలంబన సాధించేలా, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా నిరంతరం క ృషి చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంట చిరునవ్వు కనిపించాలనే లక్ష్యంతో, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రేమ జవహర్ లాల్ భరోసా ఇచ్చారు. కొత్త సంవత్సరం ప్రశాంతి నగర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు



నింపి, ఐక్యత, సౌభ్రాత ృత్వంతో ముందుకు సాగే సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రానికే కల్వకుర్తి ఆదర్శం

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**మహేశ్వరం, జనవరి 1 ( నినాదం) :** తెలంగాణ రాష్ట్ర కు కల్వకుర్తి నియోజకవర్గం ఆదర్శంగా తీసుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని కల్వకుర్తి నియోజ కవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు గ్రామపంచాయతీ, పలు గ్రామాల ప్రజలు సీనియర్ నాయకుల, కార్యకర్తల, అభిమానులతో సీఎం రేవంత్ రెడ్డి కు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేస్తూ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి



నియోజకవర్గం పరిధిలోని అభివ ృద్ధి సంక్షేమ పథకాల ఎల్లవేళలా సీఎం చొరవ తీసుకుంటుందని కొనియాడారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి క ృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రజాసంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం క ృషి చేస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి ను ఆదరిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## కొత్త ఏడాది జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం

### కారు ఢీకొని యువకుడు మృతి



**జవహర్ నగర్, జనవరి 1 (నినాదం):** కొత్త సంవత్సరం వేల జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిగడ్డలో అతివేగంగా దూసుకు వచ్చిన గుర్తుతెలియని కారు రోడ్డు పక్కన నిలిచి ఉన్న యువకుడిని ఢీకొట్టగా అక్కడకక్కడే మ ృతి చెందాడు. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం గోపగాని స్వామి భార్య అరుణ ఇద్దరు కుమారులు శివ, నందీశ్వర్ తో కలిసి జమ్మిగడ్డలోని దేవినగర్ లో నివాసం ఉంటున్నారు. గత 20 ఏళ్ల క్రితమే నగరానికి వలస వచ్చిన స్వామి కుటుంబం కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చిన్న కుమారుడు నందీశ్వర్( 16) దూరవిద్యలో పదవ తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో జై జవాన్ కాలనీ కమాన్ పక్కన గల టీ స్టాల్ వద్ద నందీశ్వర్ నిల్చుని ఉన్నాడు. దమ్మాయిగూడ నుంచి రాధిక వైపు అతివేగంగా దూసుకు వచ్చిన గుర్తు తెలియని కారు నందీశ్వర్ ను ఢీకొట్టింది. ఈ క్రమంలో నందీశ్వర్ కు తీవ్ర గాయాలు అవడంతో అక్కడికక్కడే మ ృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ధావకానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చేతికి అంది వచ్చిన కుమారుడు నందీశ్వర్ మ ృతి చెందాడని తెలవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## నూతన సంవత్సర సందర్భంగా కేఎం ప్రతాప్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు, పెద్దలు



**కుత్బుల్లాపూర్, జనవరి 1 (నినాదం) :** నూతన సంవత్సరం సందరరేగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ కాలనీలా, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, కార్మిక నాయకులు, అభిమానులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా ప్రతాప్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ రామిశెట్టి రామక ృషా?రావు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మైనార్టీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిగే రమేష్ ముదిరాజ్, షేక్ బాబు మియా, హరిబాబు, ఊరడి దాస్, షేక్ గౌస్, బుచ్చిరెడ్డి, వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గార శ్రీనివాస్, సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి క ృష?, అల్మెలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాంతారావ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్జీవో భవనంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కరీంనగర్, జనవరి 1(నినాదం)**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టిఎన్జీవో భవనంలో ఉద్యోగులందరూ కలిసి కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, స్వీట్లు తినిపించుకుని ఆత్మీయంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానంతరం ఉద్యోగ సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రపల్ దేశాయ్, ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ (ఏసీఎల్‌బి) అశ్విని తానాజీ వాకిడే ఐఏస్ ను, ఆర్డీఓ మహేష్ , ఏవో గడ్డం సుధాకర్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,




ఉద్యోగులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మంచి భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ, అధికారుల ఆశీస్సులు చిరు ఉద్యోగులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, గంగారపు రమేష్, ఒంటెల రవీందర్ రెడ్డి, నల్ల వెంకటరెడ్డి, విజయ్ రాజేష్, భరద్వాజ్, వాస్తవి గౌడ్, శ్రీమాన్ రెడ్డి, ఇరుమల్ల శారద, సబిత, సునీత, హరిప్రియ, శైలజ, స్వర్ణలత, సుస్మిత, మన్మిట్, రాజేశ్వరరావు, అక్బర్, అస్గర్, శంషాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.అలాగే నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష–కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్ టీఎన్జీవో నాయకులు కామ సతీష్, గిరిధర్ రావు, , పట్టం శ్రీనివాస్, బోనాల రవి, నారాయణ, జీవన్ రెడ్డి, సాయి సహా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొని పరస్పరం అలైబలై తీసుకుంటూ ఆత్మీయతను పంచుకున్నారు.

# సమాధుల ధ్వంసం.. నిరసన వ్యక్తం చేసిన మత పెద్దలు





**ధర్మపురి జనవరి 01 ( నినాదం)**

ఖబ్రస్థాన్‌లోని ముస్లీంల సమాధులను ధ్వంసం చేయడంపై ముస్లిం మతపెద్దలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ముస్లిం మత పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి పట్టణశివారులోని కమలాపూర్ రోడ్డు వైపు గల ఖబ్రస్థాన్లో పవిత్ర సమాధులను ధ్వంసం చేయడం దారుణమని ముస్లీం మతపెద్దలు తీవ్రంగా మండిపడ్డారు. కాంట్రాక్టర్ తో పాటు విద్యుత్ శాఖ ఉద్యోగి లైన్ ఇన్స్పెక్టర్ నరేందర్ అనాలోచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసే నెపంతో విద్యుత్ శాఖ సిబ్బంది కావాలనే కమలాపూర్ రోడ్డు వైపు గల ఖబ్రస్థాన్లో మతపెద్దగా పేరుగాంచిన హుస్సేన్ షావలి యొక్క సమాధిని పూర్తిగా ధ్వంసం చేసి పక్కన్నే ఉన్న గోరిల్లా వాగులో పారేశారని , ఇలా చేయడం సరికాదన్నారు విద్యుత్ స్తంభాలు వేయడానికి ఉన్న చెట్లను నరికివేయాల్సిన అవసరమేమిటని ప్రశ్నించారు. విషయం దావానలంగా వ్యాపించడంతో ముస్లీంలు మతపెద్దలతో పాటు దాదాపు 200 యువకులు అక్కడకు చేరుకొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్వీకుల జ్ఞాపకాలను చెదరగొట్టడం ముస్లిం ల ఆత్మగౌరవాన్ని తొక్కేలా సమాధులు కూల్చడం వలన మత విద్వేషాలకు దారితీసే ప్రమాదమున్నదని హెచ్చరించారు. తక్షణమే బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు డిమాండ్ చేశారు. ఖబ్రస్థాన్లకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం, అధికారయంత్రాంగం పూర్తిగా విఫలమైందని ముస్లీం నాయకులు ఆరోపించారు . స్థానిక నాయకులు జోక్యం చేసుకుని సమస్యను సద్దుమనిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు అఫ్జల్, యూనుస్, సయ్యద్ ఆసీఫ్, యూసుఫ్, ఇస్మాయిల్, రఫియోద్దీన్, షబ్బీర్, షోకత్, ఇంత్యాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్, జనవరి 1(నినాదం)**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని, పోలీస్ అధికారులు, సిబ్బంది మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ, 2026 సంవత్సరం పోలీస్ కుటుంబాలందరికీ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణలో గతేడాది అంకిత భావంతో పనిచేసిన అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత చేరువవుతూ, మెరుగైన సేవలందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు, సిఐలు, ఆర్ఎస్ఐలు, కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిబ్బంది అందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు**

**ధర్మపురి, జనవరి 01 ( నినాదం)**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భా జపా గెలుపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న పథకాలను వివరించి ధర్మపురి మున్సిపల్ లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ధర్మపురి పట్టణ శాఖ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక వాసవి AC ఫంక్షన్ హాల్ లో బిజెపి ధర్మపురి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య కార్యకర్తలతో కలిసి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దామెర రామ్ సుధాకర్ రావు మాట్లాడుతూ భా జ పా సిద్ధాంతాలను నమ్మి ప్రజలు కేంద్రంలో అధికారం కట్టబెట్టారని అలాగే గ్రామీణ



ప్రాంతాల్లో కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో గెలుపు దిశగా కృషి చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, మండల అధ్యక్షులు కమలాపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ ,జిల్లా కార్యదర్శి బెజ్జారాపు లవన్, జిల్లా నాయకులు బండారి లక్ష్మణ్, పట్టణ పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు ,శక్తి కేంద్రం ఇంచార్జీలు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# సిఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్



**కరీంనగర్, జనవరి 1(నినాదం)**

నూతన సంవత్సరం సందర్భంగా, హైదరాబాద్ సెక్రటరేట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ కు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా సుడా చైర్మన్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.సిఎం సానుకూలంగా స్పందించినట్లు సుడా చైర్మన్ తెలిపారు.



# ఏఎస్సైని సన్మానించిన ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి జనవరి 1 నినాదం**

ఆంగ్ల నూతన సంవత్సరం 2026 సందర్భంగా శ్రీయుత గౌరవనీయులైన అశోక్ కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జగిత్యాల మరియు శేషాద్రిని రెడ్డి. ., అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జగిత్యాల, పి. వెంకటరమణ, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, స్పెషల్ బ్రాంచ్,జగిత్యాల మరియు ఆరిఫ్ ఆలీఖాన్, ఇన్స్పెక్టర్ స్పెషల్ బ్రాంచ్,జగిత్యాల మరియు సీహెచ్. సతీష్, ఎస్సై సమక్షంలో ఇండియన్ పోలీస్ మెడల్ వచ్చినందుకు మరియు తెలంగాణ రాష్ట్రంలో పాస్పోర్ట్ వెరిఫికేషన్ లో మొదటి స్థానంలో మన జగిత్యాల జిల్లా సంపాదించేందుకు కృషి చేసిన సందర్భంగా శ్రీనివాస్ ను సన్మానించారు.



# మృతుని కుటుంబానికి సర్పంచ్ ఉదారత

**వెల్గటూర్, జనవరి 1(నినాదం న్యూస్)**

వెల్గటూర్ మండల కేంద్రంలో కొన్ని రోజుల క్రితం మృతి చెందిన సతీష్ కుటుంబానికి సర్పంచ్ బండమీది కవిత గోపి బాసటగా నిలిచారు.అకాల మృత్యువు చెందిన సతీష్ అంతిమ సంస్కారాల కు చేయూత నందించి కర్మ రోజుకు కావాల్సిన రైస్ బ్యాగ్ లను స్థానిక వైశ్య కులస్తుల సహకారంతో అందించి మరో మారు తన ఉదారతను చాటుకున్నారు.పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తన ఉదారతతో సర్పంచ్ బండమీది కవిత గోపి చాటుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్య

**తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**




**కరీంనగర్, జనవరి 1(నినాదం)**

ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్య నేర్పించబడుతుందని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. మోదీ గిఫ్ట్ పేరిట కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్లను గురువారం నల్లగొండ జడ్పి పాఠశాల విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సైకిల్ పంపిణి కార్యక్రమానికి అతిథిగా హాజరైన జగదీశ్వరాచారి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచేలా గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని కోరారు. కష్టపడి చదువుకొని 10లో అత్యధికంగా మార్కులు తెచ్చుకున్నవారికి ఎదో ఒక సహాయం అందిస్తామని నల్లగొండ, మక్తపల్లి సర్పంచ్ లు ప్రకటించారు.మోదీ గిఫ్ట్ పేరిట ఉచితంగా సైకిల్ లను సంజయ్ కు 10/10 జీపిఏ సంపాదించి రిటర్న్ గిఫ్ట్ ఇద్దామని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన నల్లగొండ సర్పంచ్ జింక మారుతి,మక్తపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, బాలయ్యపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ లను శాలువాలతో సన్మానం చేసారు.జిల్లా ఈసి చింతం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మార్క హరి, ఓబీసి అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజు,మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్షి , బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వార్డు సభ్యులు నారాయణపురం తిరుపతి, జాడి రాజు, స్థానిక బీజేపీ కార్యకర్తలు గాండ్ల రాము, ప్రదీప్ రెడ్డి, సాయి క్రిష్ణ,జక్కుల ప్రశాంత్,సుగుణాకర్, మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ



జమ్మికుంట, జనవరి1 (నినాదం): జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము సామాజిక తనిఖీ ఉంటుందని ఎంపీడీఓ పద్మావతి తెలిపారు. ఉదయం 10గంటలకు 20గ్రామాలకు సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమము నిర్వహించనునట్లు తెలిపారు. 2024 –25 లో ఉపాధి హామీ పథకం కి వచ్చిన నిధులు వివరాలు, కూలీలకు చెల్లించిన వేతనాల రేట్లు తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. తగిన రికార్డు లతో హాజరు కావాలన్నారు.



# నూతన కార్యవర్గం ఎన్నిక

**గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూడ లక్ష్మణ్**
**మండల శాఖ అధ్యక్షుడిగా నక్క జితేందర్**

**బుగ్గారం, జనవరి 1(నినాదం)**

బుగ్గారం మండల కేంద్రంలో గురువారం నాడు అంబేద్కర్ సంఘ భవనం వద్ద నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూడ లక్ష్మణ్ మండల శాఖ అధ్యక్షుడిగా నక్క జితేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా నక్క శంకర్ ఉపాధ్యక్షులుగా నక్క పెద్దిరాజు నక్క కిషోర్, కోశాధికారిగా దూడ అంజయ్య సంయుక్త కార్యదర్శిగా దూడ తిరుపతి, ఎర్రం శ్రీనివాస్ ప్రచార కార్యదర్శిగా దూడ లోకేష్ ఉప్పారపు అనోక్ లు ఎన్నికయ్యారు. తదనంతరం ఈ కార్యవర్గానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్ సన్మానించారు ఈ సందర్భంగా గ్రామ శాఖ,మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ కులం సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు పెద్దలు మాజీ అధ్యక్షుడు నక్క చంద్రమౌళి మాజీ ఉపాధ్యక్షుడు దూడ జీవన్ ఏడవ వార్డు మెంబర్ దూడపోచ రాజయ్య,రెండవ వార్డ్ మెంబర్ పలువురు సీనియర్ నాయకులు సంఘ నాయకులు పాల్గొన్నారు.



# నగర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**కరీంనగర్, జనవరి 1(నినాదం)**


నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని మంకమ్మ తోటలోగల 37వ డివిజన్ మీకోసం, నగర బిఆర్ఎస్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని , సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, 2026వ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని అందరూ.. ఆయురా రోగ్యాలతో ఉండాలని వారు ఆకాక్షించారు. డివిజన్ ప్రజలకు, నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,చల్ల హరిశంకర్ మిత్రబృందం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ చేయడం హర్షించదగ్గ విషయం

**సేవా కార్యక్రమాలకు మార్గదర్శకుడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, జనవరి 1(నినాదం)**

మానవాళికి సేవ చేయడం వలన ఎంతో తృప్తిని ఇస్తుందని, ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలు కలుగుతాయని సిరిశెట్టి రాజేష్ గౌడ్ , వివిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఇతర సభ్యులతో కలిసి స్థానిక బొమ్మకల్ బైపాస్ లో గల వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో వివిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి



వన్నెతెస్తూ ఎంతోమంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఒక మార్గదర్శకునిగా నిలుస్తున్న ప్రముఖ విద్యావ్యత్త అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్ఫూర్తితో నూతన సంవత్సర వేడుకలను వృద్ధుల నడుమ నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని వివిఎస్ఆర్ ఫౌండేషన్ వారి ప్రణాళికలో భాగంగా వృద్ధులకు పండ్లతో పాటు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని వారు చెప్పారు. నరేందర్ రెడ్డి మాకు గొప్ప స్ఫూర్తి అని ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు ప్రేరేపించడం సమాజానికి చేయూతనివ్వాలని ఒక పిలుపుతో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని సమాజాభివృద్ధికి దోహద పడుతున్నామని చెప్పారు. వృద్ధాశ్రమాన్ని చక్కగా నిర్వహిస్తున్న, వృద్ధుల యొక్క భాగోగుల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్న నిర్వాకుడు వీరమాధవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఎర్రోళ్ల మల్లేశం , ప్రసాద్ చారి , చొప్పదండి సత్యం గ, దినేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నిబద్ధతకు మారుపేరు సోమశేఖర

**దశాబ్ద కాలంగా కస్టమర్లకు మెరుగైన సేవలు..**
**కస్టమర్ల నమ్మకమే మా పెట్టుబడి..**
**డైరీ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎండి నరేందర్...**

**జమ్మికుంట, జనవరి 1 (నినాదం)**



కస్టమర్ల నమ్మకమే పెట్టుబడిగా దశాబ్ద కాలంగా సోమశేఖర చిట్ ఫండ్ సంస్థ విశిష్ట సేవలు అందిస్తుందని సోమశేఖర చిట్ ఫండ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ దూడం నరేందర్ తెలిపారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని సోమశేఖర చిట్ ఫండ్ కంపెనీ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, దశాబ్ద కాలంగా నిజాయితీతో కూడిన వ్యాపారం చేస్తూ అంచెలంచలుగా తమ సంస్థ అభివృద్ధి చెందుతుందని వివాదాలకు దూరంగా కస్టమర్ల సంక్షేమమే లక్ష్యంగా వ్యాపారం నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పది సంవత్సరాల క్రితం ప్రారంభించిన సోమశేఖర చిట్ ఫండ్ సంస్థ నేడు కోటి రూపాయల టర్న్ ఓవర్ తో నడుస్తుందని ఇందుకు సహకరిస్తున్న మా కస్టమర్లకు ఏజెంట్లకు సిబ్బందికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు. మా సంస్థ ద్వారా ప్రత్యక్షంగా పదిమందికి పరోక్షంగా మరొక పదిమందికి ఉపాధి కల్పిస్తున్నామని ఇదే ఉత్సాహంతో ఈ కొత్త సంవత్సరంలో వ్యాపారాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని కస్టమర్లకు నమ్మకంతో కూడిన వ్యాపారాన్ని అందించడం వల్ల వారి ప్రోత్సాహంతో సంస్థ తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని అన్నారు. అనంతరం సోమశేఖర చిట్ ఫండ్ ఏజెంట్లు సిబ్బంది ఆధ్వర్యంలో డైరీ క్యాలెండర్ ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజేష్ రికవరీ సిబ్బంది కపిల్ రాజేశం తోపాటు శ్రీమన్నారాయణ శ్రీనివాస్ శివశంకర్ న్యాలకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

**మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్**

**జమ్మికుంట, జనవరి 1 (నినాదం**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జీ చేసుకోవాలని అయన తెలిపారు. నేటి నుండి ఈ నెల 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# "స్పందన"లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**అనాథల మధ్య వేడుకలు సంతోషంగా ఉన్నాయి**
**సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్**

**జమ్మికుంట, జనవరి 1 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి స్పందన అనాథాశ్రమం లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ అనాథ పిల్లల మధ్య పిల్లలతో కలిసి ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం స్పందన అనాథ ఆశ్రమంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని పిల్లలందరికీ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి బెడ్స్ పండ్లు పంపిణీ చేసి పిల్లలకు అన్నదానం చేయడం జరిగిందని అన్నారు. అనాథలు అంటే తల్లిదండ్రులు లేని వారు కాదని వారికి అండగా మేము ఉన్నామని భరోసా కల్పిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడమే మా లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాల సదానంద, జక్కే ప్రతాప్, శ్రీనివాస్ దొడ్డ రాజు ఒల్లాల శ్రీకాంత్ మిడిదొడ్డి సాయిరాం జూకంటి కమల్ రాకేష్ శివ పాల్గొన్నారు.



# పోస్ట్ ఆఫీస్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**జమ్మికుంట, జనవరి 1 (నినాదం)**

జమ్మికుంట పోస్ట్ ఆఫీస్ ఆవరణంలో నూతన సంవత్సర వేడుకలను పోస్టు మాస్టర్ యు మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, గడిచిన కాలాన్ని ఒక తీపి జ్ఞాపకంగా ఉంచుకొని రాబోయే కాలాన్ని ప్రశాంతమైన వాతావరణంలో అద్భుతంగా తీర్చిదిద్దుకొని ముందుకు కొనసాగాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి సిబ్బందికి అందించారు. పట్టణ ప్రజలు కొత్త సంవత్సరంలో తమ ఆదాయాన్ని కొంత మేరకు పోస్ట్ ఆఫీస్ లో సేవింగ్స్ చేసుకొని డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. నేడు చేసిన పొదుపు రేపటికి ఉపయోగపడుతుందని వృథా ఖర్చులను తగ్గించుకొని డబ్బులు పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

### రోడ్డు భద్రత పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 1 (నినాదం) :** జనవరి ఒకటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను వనపర్తి జిల్లాలో అత్యంత సవ్యంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా రోడ్డు రవాణా అధికారులతో కలిసి జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన గోడ పత్రికలు, కర దీపికలు, స్టిక్కర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. జనవరి1 నుంచి నెల రోజుల పాటు నిర్వహించే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. రోజుకో కార్యక్రమం చొప్పున ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనల పై విద్యార్థులు, యువత, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, పాఠశాలల మేనేజ్మెంట్ బస్సు డ్రైవర్లకు రోజుకొక సంఘం వారిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జనవరి 8న కలెక్టరేట్ నుండి ట్యాంక్ బండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి లఘు నాటికలు ఏర్పాటుకు ప్రణాళికలు చేశారు. జనవరి 9వ తేదీన జిల్లాలోని అందరు లారీ డ్రైవర్లకు, 13న ఆటో డ్రైవర్లకు,



జనవరి 19న తుఫాన్, ఇతర లైట్ గూడ్స్ వెహికిల్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు, చికిత్స క్యాంప్ లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని చెప్పారు. ద్విచక్ర వాహన దారులకు హెల్మెంట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించి అవగాహన సదస్సులు విజయవంతం చేయాలని కలెక్టర్ రోడ్డు రవాణ అధికారిని ఆదేశించారు.



జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం, వెహికిల్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం వనపర్తి, కొత్తకోట రోడ్డుపై రోడ్డు భద్రతపై జిల్లా రోడ్డు రవాణా అధికారి మానస, సిబ్బంది హెల్మెట్ ధరించిన వారికి, కారు సీట్ బెల్ట్ వేసుకుని డ్రైవ్ చేస్తున్న వారికి పుష్పం అందించి అభినందించారు

## రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో మహాదేవపూర్ విద్యార్థులు



**మహదేవపూర్ జనవరి 1, (నినాదం):** నేటి నుండి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జిఎంసి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి క్రాస్ కంట్రీలో సిల్వర్, బ్రాంచ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు గణేష్, అక్షితలు ఇటీవల జరిగిన భూపాలపల్లి అథ్లెటిక్ అసోసియేషన్ వారు కాటారం మండల కేంద్రంలో జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ నిర్వహించగా అందులో అండర్ 16 విభాగంలో 2 కే యం లో పాల్గొని మెడల్స్ సాధించాలని దీంతో రాష్ట్రస్థాయి రాష్ట్ర క్రాస్ కంట్రీ మీట్ కు ఎంపిక కావడం హర్షనీయమని ఆయన వివరించారు. విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తున్న పాఠశాల పిడి పూరి?మను ఈ సందరరేగా ఆయన అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## సర్పంచ్ దంపతులను సన్మానించిన బాల్యమిత్రులు



**నల్లబెల్లి, జనవరి 1 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సంపాదించి సర్పంచ్‌లుగా గెలుపొందిన సర్పంచ్ దంపతులను చిన్ననాటి మిత్రులు గురువారం ఘనంగా సన్మానించారు. ప్రజాసేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న వారిని సత్కరించడం ద్వారా గ్రామ అభివ ృద్ధికి తమ వంతు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి -ప్రకాష్‌తో పాటు లెంకాలపల్లి గ్రామ సర్పంచ్ కస్తూరివిజయలక్ష్మి రవీందర్‌లను 1992-93 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివ ృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, విద్య, పేదల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్ దంపతులు స్పందిస్తూ తమపై ఉంచిన నమ్మకాన్ని వ ృథా చేయకుండా గ్రామాల సమగ్ర అభివ ృద్ధికి క ృషి చేస్తామని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందేలా పనిచేస్తామని తెలిపారు. గ్రామంలో లోటుపాట్లు లేకుండా ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్, రవీందర్, బాల్యమిత్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ఆర్ట్ పోటీల్లో గోల్డ్ మెడల్..



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన మేళ్లచెరువు కార్తీక్ రాజు విద్యార్థి జాతీయస్థాయిలో నిర్వహించిన మాస్టర్ ఆర్ట్ కాంపిటీషన్లో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అభినందించారు. ముంబైలో నిర్వహించిన మాస్టర్ ఆర్ట్ కాంపిటీషన్లో గ్రామానికి చెందిన రాజు గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయికి సెలెక్ట్ కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పలువురు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జకరయ్య గుండ్లపల్లి వెంకటేశ్వర్లు పగిడి రామారావు బొర్రా వీరబాబు శీలం సైదులు గూడపూరి క ృష?య్య, చింతా వెంకట్, చిప్పల వెంకటి తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్‌గా ఎన్నికైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు ఘన సన్మానం




**మిర్యాలగూడ జనవరి1 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా నియామకం అయినా శాసన మండలి సభ్యులు,మాజీ డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్, ఎంఎల్సి శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని చెప్పారు.గిరిజన తెగలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద ృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించేందుకు క ృషి చేస్తానని తెలిపారు.ముఖ్యం బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో చర్చించి ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు.అనంతరం 2026 సంవత్సరం కేక్ ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్,లక్ష్మణ్ నాయక్,రవి నాయక్,వెంకన్న నాయక్,మాజీ మండల విద్యాధికారి బాలాజీ నాయక్,ప్రధానోపాధ్యాయులు ధర్మ నాయక్,గోపి నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,మక్లా నాయక్, నెహ్రూ నాయక్,శ్రీనివాస్ రావు నయ,క ృష?కాంత్,సైదులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చైర్మన్‌గా బౌతు రమేష్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చైర్మన్‌గా బౌతు రమేష్‌ను నియమిస్తూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ఎస్సీ చైర్మన్ నాగరిగారి ప్రీతం, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దబ్బెట రమేష్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఇస్లావత్ దేవన్ బట్టు కరా?కర్ కు ఆయన ఈ సందర్బంగా క ృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### ఉప్ప సర్పంచ్ లకావత్ సవేందర్



**మల్హర్, జనవరి1 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూర్ గ్రామంలో ఉప్ప సర్పంచ్ లకావత్ సవేందర్, 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితంలో వెలుగులు నింపాలని కోరుతూ కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి, చెడులను కష్ట, సుఖాలను సమానంగా స్వీకరించే ఓర్పు ని అలవర్చుకుంటూ ఆశావహ ద ృక్పథంతో తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని కోరారు. ఆశతో జీవించడమే జీవిత పరమాత్మమని ప్రజలందరు మంచి జరుగుతుందని ఆశతో జీవించలి. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని .మేధావులకు, కవులు, కళాకారులు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, గ్రామ ప్రజలకు కార్యకర్తలు నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారు .

## బీసీ కాలనీ ప్రజలకు తీరిన నీటి సమస్య

### నూతన బోరను ప్రారంభించిన సర్పంచ్ లాజర్, ఉపసర్పంచ్ జగ్గయ్య...

**కోదాడ/అనంతగిరి (నినాదం):** నంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో బీసీ కాలనీలో ప్రజలకు నీటి సమస్య తీరింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ కంటూ లాజరు, ఉపసర్పంచ్ గింజుపల్లి జగ్గయ్య మూడో వార్డులో నూతన బోరు ఏర్పాటుచేసి గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రారంభించారు. దీంతో గ్రామంలో 2,34,5 వార్డులలో నీటి సమస్య తీరుతుందని వేసవిలో సైతం నీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదని వారు తెలిపారు. ప్రణాళిక ప్రకారం గ్రామంలో ఒకొక అభివ ృద్ధి కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. అభివ ృద్ధి కార్యక్రమాలలో గ్రామస్తులు సహకరించాలని ఈ సందరరేగా వారు ఇరువురు కోరారు.ఇచ్చిన హామీ నెరవేర్చిన ఖానాపురం పాలకవర్గానికి బీసీ కాలనీ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, కాంగ్రెస్



నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు మెంబర్ లు శీలం శ్రావణి నాగేంద్రబాబు, మాధవి గోపి, గ్రామస్తులు కొలిచలం వెంకటేశ్వర్లు, సిద్దేపల్లి లక్ష్మయ్య, ఆలూరి రమేష్, రామయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**మహదేవపూర్ జనవరి1(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. పాఠశాలలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి చందు అండర్ 14 విభాగంలో వాలీబాల్ క్రీడలో నేషనల్ కు ఎంపిక కాబడి తెలంగాణ రాష్ట్రం తరపున ఈనెల 5 నుండి 9 వరకు జరుగు ఉత్తరాంచల్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో పాల్గొని ఐబ్రో కోడింగ్ చేసి పలువురి మన్ననలు పొందిన స్నిగ్ధ, తన్మయిలను గైడ్ టీచర్ గా వ్యవహరించిన మధు, జీవ వైవిధ్యం పరిరక్షణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన టీచర్ ప్రభాకర్ రెడ్డి లను ఆయన ఈ సందరరేగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్‌తో బాల కార్మికులు లేని జిల్లాలుగా మారుస్తాం

### బాలల పరిరక్షణలో గణనీయంగా పురోగతి సాధించాం

### ఆర్డీఎస్ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 1 (నినాదం) :** 2026 జనవరి1 నుండి ప్రారంభమయ్యే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కీలక పాత్ర పోషించి బాల కార్మికులు లేని జిల్లాలుగా మారుస్తామని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ చెప్పారు. బాల కార్మికుల, బాల్య వివాహాల నిర్మూలన, ప్రగతిపై గురువారం మీడియాకు వివరించారు. 2025 సంవత్సరంలో బాలల పరిరక్షణలో వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాలు గణనీయంగా పురోగతిని సాధించాయని చెప్పారు. ఈ మూడు జిల్లాల్లో బాల్యవివాహాలను నిర్మూలించడానికి బాలికల తల్లిదండ్రులతో అండర్ టేకింగ్ తీసుకోవడం జరిగిందని, పిల్లలు బాల కార్మిక వ్యవస్థనుండి, మానవ అక్రమ రవాణా నుంచి రక్షించబడ్డారని వివరించారు.జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖ అధికారులతో కలిసి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ బాల్య వివాహాలను, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు విశేషమైన క ృషి




చేస్తున్నామని పేర్కొన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ 2025 జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లా యంత్రాంగంతో కలిసి వనపర్తి జిల్లాలో 74 మంది, జోగులాంబ గద్వాల జిల్లాలో 75 మంది, మహబూబ్ నగర్ జిల్లాలో 102 మంది చిన్నారులను రక్షించడంలో కీలక పాత్ర పోషించిందని చిన్నమ్మ థామస్ అన్నారు.రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనే నెట్‌వర్క్‌లో దేశంలోనే అతిపెద్ద బాలల రక్షణ భాగస్వామి అని, ఈ నెట్‌వర్క్‌లో దేశవ్యాప్తంగా 451 జిల్లాల్లో 250 కిపైగా ఎన్‌జీఓలు పిల్లల హక్కులను కాపాడేందుకు, పిల్లలపై జరిగే నేరాలను నివారించేందుకు పనిచేస్తున్నాయని ఆమె గుర్తు చేశారు. నివారణ, రక్షణ, న్యాయ చర్య అనే 3పి నమూనా ప్రకారం పనిచేస్తూ జనవరి 2025 నుండి ఇప్పటివరకు ఈ నెట్‌వర్క్1,98,628 బాల్య వివాహాలను అడ్డుకున్నదని, 55,146 మంది పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించిందని ఆమె చెప్పారు. దేశవ్యాప్తంగా రక్షించబడిన అక్రమ రవాణా బాధితుల్లో 40,830 మంది బాలురు, 14,316 మంది బాలికలు ఉన్నారని, మొత్తం 42,217 బాలల అక్రమ రవాణా కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల రక్షణ పరంగా 2025 సంవత్సరం మాకు మైలురాయి లాంటిదని, జిల్లా పరిపాలన, పోలీస్ అధికారులు, గ్రామ పంచాయతీలు, ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం వల్ల స్పష్టమైన మార్పు కనిపిస్తోందని అన్నారు. పిల్లలు మన సమాజంలో అత్యంత అసహాయ వర్గం వారిని రక్షించడం ఎంతో కీలకం అయినప్పటికీ అది మొదటి అడుగు మాత్రమేనని పేర్కొన్నారు. వారి పునరావాసం, తిరిగి పాఠశాలలకు పంపించడం, పేదరికం, బాల కార్మికత్వం, బాల్య వివాహాల చక్రాన్ని విరిచేందుకు బలహీన కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా మద్దతు అందించడం అత్యంత అవసరమని చెప్పారు.దేశవ్యాప్తంగా ఉన్న ఇతర జే ఆర్ సి భాగస్వాంతో కలిసి ఈ ఎన్‌జీఓ 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించటం, బాల కార్మికత్వం నుంచి పిల్లలను రక్షించటం జరుగుతుందన్నారు. అలాగే శ్రమ, వివాహం, వేశ్యావ ృత్తి కోసం జరిగే అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర బాలల అక్రమ రవాణా కేసులను గుర్తించటంపై తీవ్రంగా పనిచేస్తోందని ఆమె గుర్తు చేశారు. ఈ నెట్‌వర్క్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహా వివిధ చట్ట అమలు సంస్థలతో సమీపంగా పనిచేస్తూ తక్షణ జోక్యం కోసం బలమైన నెట్‌వర్క్ మద్దతుపై ఆధారపడుతోందని అన్నారు.ప్రతి మతంలో వివాహాలను నిర్వహించేది మత పెద్దలే కావడం వల్ల బాల్య వివాహం శిక్షార్హమైన నేరమని, ఎటువంటి మతం లేదా విశ్వాసం ఈ నేరాన్ని సమర్థించదని తెలిపేందుకు దేశవ్యాప్తంగా మూడు లక్షలకు పైగా వివిధ మతాలకు చెందిన మత నాయకులను ఈ నెట్‌వర్క్ భాగస్వాములుగా చేసుకుందని చెప్పారు. జిల్లాలోని అనేక మత ప్రదేశాల్లో బాల్య వివాహాలకు అనుమతి లేదని ప్రకటించే పోస్టర్లు ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు. 'బాల్ వివాహ ముక్త భారత్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రచార కార్యక్రమంలో జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేస్తామని అన్నారు. వివాహాలకు సేవలు అందించే క్యాటరర్లు, టెంట్ సరఫరాదారులు, దర్జీల వంటి కీలక వ్యక్తులను కలిసి బాల్య వివాహాల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తామని చిన్నమ్మ థామస్ చెప్పారు

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు



**మిర్యాలగూడ జనవరి1 (నినాదం) :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అన్నారు గురువారం కాల్వపల్లి గ్రామంలో రైతులు, రైతు కూలీల నడుమ నాటు వేసే దగ్గర నూతన సంవత్సర వేడుకలను కాల్వపల్లి తండా గ్రామ సర్పంచ్ ధీరవత్ అంజలి లింగానాయక్ తో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి శాసనమండలి సభ్యులు కేత శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వేగంగా అభివ ృద్ధి చెందుతుందని, వారి సహకారంతో గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో గ్రామాలలో నూతన కల వచ్చిందని తెలిపారు.కాంగ్రెస్ పనిచేస్తుందని, కాంగ్రెస్ పార్టీ బడుగు ,బలహీన వర్గాలకు, రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాల్వపల్లి మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్ ,తండాగ్రామ ఉప సర్పంచ్ శిరీషాల సాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగోతు మల్సూర్, ఇస్లావత్ క ృష? ,మోతి అశోక్ ,సిరిశాల శ్రీను ,సిరిశాల అశోక్ , సిరిశాల అంజమ్మ సిరిశాల రాములమ్మ, వెంకటమ్మ, రాజమ్మ, సిరిశాల సోమయ్య, గణేష్ తదితరులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబంపై అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్

**డోర్నకల్/మరిపెడ జనవరి 01(నినాదం) :** తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీ ఎన్పీడీసీఎల్ )అధికారుల నిర్లక్ష్యంతో కొత్త ఇంటికి మీటర్ లేక ఇబ్బంది పడుతున్న కుటుంబం స్వయాన లంబాడీల కుల సంఘంకు రాష్ట్రం లో నాయకత్వం వహిస్తున్న కుటుంబం పై వివక్ష చూపించిన అధికారులు, రాష్ట్రం లో ప్రతి ఇంటికి మీటర్ పెట్టి కరెంట్ సప్లై చేయాల్సిన బాధ్యత ఆ విభాగం పై ఉంటుంది.చట్టం ప్రకారం, ఆ విభాగం యొక్క షరతుల ప్రకారము కట్టాల్సిన డీ డీ అమౌంట్ కట్టిన కూడా ఇంటికి విద్యుత్ సరఫరా కు సౌరక్యం కల్పించకుండా ఇబ్బందులకు గురిజేస్తున్న విద్యుత్ శాఖ మహబూబాబాద్ జిల్లా అధికారులు.ఆ




విషయం పై పోలీస్ విభాగాన్ని సంప్రదించడానికి వెళ్ళిన కుటుంబం పై మహబూబాబాద్ జిల్లాలో కేసు బనాయించిన పోలీస్ అధికారులు,సదరు సబ్ ఇన్స్పెక్టర్ లా తీరు పై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి.అని జిల్లా అధికారులను కోరుతున్నట్లు లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు.అక్రమ కేసు బనాయించిన వరంగల్ పోలీస్ విభాగం వార్త మరవక ముందే మరో అక్రమ కేసు బనాయించారా అనే అనుమానాలు సామాన్య ప్రజలకు కలిగే విధముగా ఉంది అని తెలియ చేశారు.పెద్దన్నగా ఉండాల్సిన పోలీస్ వ్యవస్థ సదరు లంబాడీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ గూగులోత్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయం లో పోలీస్ వ్యవస్థ ఏక పక్షముగా వ్యవహరించి సదరు కుటుంబం పై అక్రమ కేసు బనాయించి కుట్ర పూరితముగా వ్యవహరించడం సరి అయినది కాదాని దుయ్యబట్టారు.ఎలాంటి విచారణ లేకుండా ఏకపక్షంగా 2 కేసు లు బనాయించడం సరి అయినది.కాదు కావున ఈ విషయం లో పోలీస్ ఉన్నత అధికారులు చొరవ తీసుకొని నిజ నిజాలు బయటకు తీసి తప్పు ఎవరిదో వారి పై చట్ట పరముగా చర్య తీసుకోవాలని అలాగే అధికార దుర్వినియోగం చేశారు.అని తేలితే సదరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే కులం పేరు తో దూషించిన సదరు విద్యుత్ శాఖ అధికారి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు..

### చలమల్ల కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**మునుగోడు, జనవరి 1 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల క ృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సురిగి నరసింహ గౌడ్, బిట్టు సత్యనారాయణ, చాపల నరసింహ, సింగు సంజీవరెడ్డి, యేశాల శ్రవణ్ కుమార్, కట్ట లింగస్వామి, చాపల సాయి, కిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు సంక్షేమానికి ప్రాధ్యానం

### -అర్జీ-2లో 100% బొగ్గు ఉత్పత్తి

### -వివరాలు వెల్లడించిన ఏరియా జీఎం వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 01(నినాదం):**
బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు కార్మికుల, కార్మిక కుటుం బాల సంక్షేమానికి యాజమాన్యం అధిక ప్రాధ్యానమిస్తోందని రామ గుండం రీజియన్-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. డిసెంబర్ మాసంలో డివిజన్ పరిధిలో సాధించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా పై గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి అర్జీ-2 ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలలో 65,84,600 టన్నులకు గాను 65,70,957 టన్నులతో 100% బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ మాసానికి గాను లక్ష్యాలలో 11,31,600 టన్నులకు గాను 10,57,106 టన్నులతో 93%, ఓవర్ బర్డ్ తొలగింపు లక్ష్యాలలో 52,50,000 క్యూబిక్ మీటర్లకు గాను 62,76,962 క్యూబిక్ మీటర్లతో 120%, అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 4,30,00,000 క్యూబిక్ మీటర్లకు గాను 4,22,87,249 క్యూబిక్ మీటర్లతో 98% శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన్నట్లు పేర్కొన్నారు.అలాగే డిసెంబర్ మాసంలో సియంపిఎఫ్ -11, సియంపిఎస్ -12, వితంతు పెన్షన్ -4, గ్రాట్యూటీ -13, ఎఫ్ బి ఐ ఎస్ (ఎ)- 34 లైఫ్ కవర్ పథకం -6, హెచ్ బి ఎల్ ఆర్ ఎస్,-3, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు-6, ఎస్ ఎల్ పి లు -187, వార్షిక ఇంక్రిమెంట్లు -37 ఇచ్చినట్టు తెలిపారు.

### లక్ష్యసాధనకు 'నూతన' ఉత్తేజంతో

## ముందుకు సాగుదాం

### అర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్

**గోదావరిఖని, జనవరి 01(నినాదం):**
య్యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు సమష్టిగా నూతన ఉత్తేజంతో ముందుకు సాగుదామని అర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ అన్నారు. గురువారం ఏరియా పరిధిలోని జీడీకే-11ఇంక్లైన్, జీడీకే-2,2ఏ, జీడీకే-1,3, జీడీకే సీ.హెచ్.పి, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్,తో అన్ని డిపార్ట్మెంట్స్ లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జీఎం పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. ఉద్యోగులు, కార్మికులు కొత్త ఆలోచనలతో విధులు నిర్వహిస్తూ నూతన ఉత్తేజంతో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని అన్నారు. రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రమాదరహిత సింగరేణి లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఏరియా అధికారులకు ,యూనియన్ ప్రతినిధులకు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్ ఓటు జియం శ్రీ కే.చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ కే.రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు, ఏ.జి.యం పి.నాగేశ్వరావు, ఏ.జి.యం, ఐ.ఇ.డి. ఎ.ఆంజనేయులు, జీ.ఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరి ఇ.రాజు, సీఎంఓఏఐ కోశాధికారి ఎ.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సేవలకు ప్రశంస పత్రం అందుకున్న స్వప్న

**గోదావరిఖని, జనవరి 1 (నినాదం):**

రామగుండం రీజియన్ 1,3 ఇంక్లైన్ ప్రాంగణంలో పర్యావ రణ పరిరక్షణకు కృషి చేసినందుకు జే. స్వప్న ను జనరల్ అసిస్టెంట్ ఆర్. జీవన్ అభినందించారు. గని పరిసరాల్లో వివిధ రకాల మొక్కలు నాటి, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పడంతో పాటు వాటి సంరక్షణలో పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగడంపై ఆయన ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ జే. స్వప్నకు ప్రశంస పత్రం అందజేశారు.

## యాదవ సంఘం సభ్యులకు సన్మానం


**ధర్మారం జనవరి 1 (నినాదం):** మండలంలోని ఎర్రగుంట పల్లె గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో యాదవ సంఘం సభ్యులు గెలిచిన సందర్భంగా ఉప సర్పంచ్ కోలా తిరుపతి కి వార్డు సభ్యులు కొమ్మ మహేందర్ అల్లం ప్రగతి శ్రీశైలం ను సంఘంఅధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యాదవ మరియు కురుమ సంఘం అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.


# ఆపరేషన్ స్మైల్‌తో బాల కార్మికులు లేని జిల్లాలుగా మారుస్తాం

### బాలల పరిరక్షణలో గణనీయంగా పురోగతి సాధించాం

### ఆర్డీఎస్ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 1 (నినాదం)**
2026 జనవరి 1 నుండి ప్రారంభమయ్యే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంతో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కీలక పాత్ర పోషించి బాల కార్మికులు లేని జిల్లాలుగా మారుస్తామని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ చెప్పారు. బాల కార్మికుల,బాల్య వివాహాల నిర్మూలన, ప్రగతిపై గురువారం మీడియాకు వివరించారు. 2025 సంవత్సరంలో బాలల పరిరక్షణలో వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాలు గణనీయంగా పురోగతిని సాధించాయని చెప్పారు.ఈ మూడు జిల్లాల్లో బాల్యవివాహాలను నిర్మూలించడానికి బాలికల తల్లిదండ్రులతో అండర్ టేకింగ్ తీసుకోవడం జరిగిందని,పిల్లలు బాల కార్మిక వ్యవస్థనుండి, మానవ అక్రమ రవాణా నుంచి రక్షించబడ్డారని వివరించారు.జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖ అధికారులతో కలిసి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ బాల్య వివాహాలను, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు విశేషమైన కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ 2025 జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లా యంత్రాంగంతో కలిసి వనపర్తి జిల్లాలో 74 మంది, జోగులాంబ గద్వాల జిల్లాలో 75 మంది, మహబూబ్ నగర్ జిల్లాలో 102 మంది చిన్నారులను రక్షించడంలో కీలక పాత్ర పోషించిందని చిన్నమ్మ థామస్ అన్నారు.రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనే నెట్‌వర్క్‌లో దేశంలోనే అతిపెద్ద బాలల రక్షణ భాగస్వామిఈ నెట్‌వర్క్‌లో దేశవ్యాప్తంగా 451 జిల్లాల్లో 250కిపైగా ఎన్‌జీఓలు పిల్లల హక్కులను కాపాడేందుకు, పిల్లలపై జరిగే నేరాలను నివారించేందుకు పనిచేస్తున్నాయని ఆమె గుర్తు చేశారు. నివారణ, రక్షణ, న్యాయ చర్య అనే 3పి నమూనా ప్రకారం పనిచేస్తూ జనవరి 2025 నుండి ఇప్పటివరకు ఈ నెట్‌వర్క్ 1,98,628 బాల్య వివాహాలను అడ్డుకున్నదని, 55,146 మంది పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించిందని ఆమె చెప్పారు. దేశవ్యాప్తంగా రక్షించబడిన అక్రమ రవాణా బాధితుల్లో 40,830 మంది బాలురు, 14,316 మంది బాలికలు ఉన్నారని, మొత్తం 42,217 బాలల అక్రమ రవాణా కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల రక్షణ పరంగా 2025 సంవత్సరం మాకు మైలురాయి లాంటిదని, జిల్లా పరిపాలన, పోలీస్ అధికారులు, గ్రామ పంచాయతీలు, ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం వల్ల స్పష్టమైన మార్పు కనిపిస్తోందని అన్నారు. పిల్లలు మన సమాజంలో అత్యంత అసహాయ వర్గం వారిని రక్షించడం ఎంతో కీలకం అయినప్పటికీ అది మొదటి అడుగు మాత్రమేనని పేర్కొన్నారు. వారి పునరావాసం, తిరిగి పాఠశాలలకు పంపించడం, పేదరికం, బాల కార్మికత్వం, బాల్య వివాహాల చక్రాన్ని విరిచేందుకు బలహీన కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా మద్దతు అందించడం అత్యంత అవసరమని చెప్పారు.దేశవ్యాప్తంగా ఉన్న ఇతర జే ఆర్ సి భాగస్వాంతో కలిసి ఈ ఎన్‌జీఓ 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించటం, బాల కార్మికత్వం నుంచి పిల్లలను రక్షించటం జరుగుతుందన్నారు. అలాగే శ్రమ, వివాహం, వేశ్యావృత్తి కోసం జరిగే అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర బాలల అక్రమ రవాణా కేసులను గుర్తించటంపై తీవ్రంగా పనిచేస్తోందని ఆమె గుర్తు చేశారు. ఈ నెట్‌వర్క్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహా వివిధ చట్ట అమలు సంస్థలతో సమీపంగా పనిచేస్తూ తక్షణ జోక్యం కోసం బలమైన నెట్‌వర్క్ మద్దతుపై ఆధారపడుతోందని అన్నారు.ప్రతి మతంలో వివాహాలను నిర్వహించేది మత పెద్దలే కావడం వల్ల బాల్య వివాహం శిక్షార్హమైన నేరమని, ఎటువంటి మతం లేదా విశ్వాసం ఈ నేరాన్ని సమర్థించదని తెలిపేందుకు దేశవ్యాప్తంగా మూడు లక్షలకు పైగా వివిధ మతాలకు చెందిన మత నాయకులను ఈ నెట్‌వర్క్ భాగస్వాములుగా చేసుకుందని చెప్పారు. జిల్లాలోని అనేక మత ప్రదేశాల్లో బాల్య వివాహాలకు అనుమతి లేదని ప్రకటించే పోస్టర్లు ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు. 'బాల్ వివాహ ముక్త భారత్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రచార కార్యక్రమంలో జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేస్తామని అన్నారు. వివాహాలకు సేవలు అందించే క్యాటరర్లు, టెంట్ సరఫరాదారులు, దర్జీల వంటి కీలక వ్యక్తులను కలిసి బాల్య వివాహాల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తామని చిన్నమ్మ థామస్ చెప్పారు

## ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే సంప్రదించండి


**సుల్తానాబాద్, జనవరి 01(నినాదం):**
ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటె ము న్సిపల్ కార్యాలయంలో సంప్ర దించాలని ముని సిపల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ ఓటర్లకు తెలి పారు. గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశా ల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఓటర్ జా బితాను మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడంజరిగిందనిఆయన అన్నా రు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటు వంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓ టర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖి త పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలి పారు. నేటి నుండి ఈ నెల 4వ తేదీ వరకు ఉద యం 10.30 గంటల నుండి సాయంత్రం5.00 వ రకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ అలీ ముద్దీన్, టిపిఓ తిరుపతమ్మ, ఏఈ రాజ్ కుమార్, శివ, చంద్రయ్య,తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో నూతన సంవత్సర వేడుకలు


**గోదావరిఖని, జనవరి 1 (నినాదం):**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ కేక్ కట్ చేసి రామగుండం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 39వ డివిజన్ శివాజీ నగర్‌లోని రీగల్ సూపర్‌మార్ట్ వద్ద కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కృషితో ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం నుండి భారీగా నిధులు సమీకరించి, దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల ఆశీస్సులతో ప్రాంతం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, ఉమా సాంబమూర్తి, చుక్కల శ్రీనివాస్, సౌమ్య రైస్ డిపో శ్రీనివాస్, యాకూబ్, శివ, విజయ్, గుడికందుల రవి, సమ్మెట స్వప్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

### -పత్తిపాక సర్పంచ్ మందాల శ్రావణి హరీష్


**ధర్మారం జనవరి 1 ( నినాదం):**
పత్తిపాక లోని ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంచుట, సదుపాయాలు కల్పినతో బాటు పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని మండలంలోని పత్తిపాక గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ అన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి మరియు గ్రామపం చాయతీ సిబ్బందికి ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థుల కోరిక మేరకు స్టేజి నిర్మాణం కోసం, రక్షిత మంచి నీటి కల్పన కోసం, ఆట స్థలం ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు.రాబోయే కాలంలో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తగిన చేయూత అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం కొత్తగా ఎన్నికైన వార్డ్ మెంబర్లను, ఉప సర్పంచ్, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాందల శ్రావణి హరీష్, ఉపసర్పంచ్ పూసాల మల్లేశం,పంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్, ఉన్నత, ప్రాథమిక , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సరిత, నూతి మల్లన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఏలేటి పద్మ లచ్చిరెడ్డి, వార్డు మెంబర్లు ఏదుల్ల అంజయ్య, కాంపెల్లి కొమురయ్య, గాజుల మునీందర్, జిల్లాల కాంతా రాజు, ఎల్మ దాసరి అంజమ్మ, కర్నే నరేష్, రేషవేణి మహేష్ , పురోహితులు విజయగిరి బ్రహ్మాచారి , ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది కారో బార్ ఎదుల్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే


**గోదావరిఖని, జనవరి 1 (నినాదం):**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## జనవరి 3న జాబ్ మేళా


**ఖమ్మం ప్రతినిధి, జనవరి 01:(నినాదం):**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వరుణ్ మోటార్స్, ఖమ్మం నందు ఉద్యోగాలు కల్పిం చుటకు జనవరి 3న శనివారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వరుణ్ మోటార్స్, ఖమ్మం సంస్థలో 105 సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 5 టెక్నీషియన్, 2 ట్రైనీ డెంటర్, 6 టెలీ కాలర్ సర్వీస్ (మహిళలు మాత్రమే), 5 సర్వీస్ అడ్వైజర్, 1 వారంటీ కో ఆర్డినేటర్, 1 స్పార్స్ పికర్, 5 సెక్యూరిటీ, 3 వాటర్ వాషర్ పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ కు ఏదైనా డిగ్రీ, టెక్నీషియన్ పోస్టులకు ఐటిఐ, టెలి కాలర్ సర్వీస్, స్పార్స్ పికర్, సెక్యూరిటీ పోస్టులకు ఇంటర్ /డిగ్రీ, ట్రైనీ డెంటర్ కు పదవ తరగతి/ఇంటర్, సర్వీస్ అడ్వైజర్, వారంటీ కోఆర్డినేటర్ పోస్టులకు డిప్లమా/బీటెక్ విద్యార్హతలు కలిగి ఉండాలని అన్నారు.ఆసక్తి ఉన్న వారు జనవరి 3న శనివారం తమ సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వరుణ్ మోటార్స్, ప్రగతి స్కూల్ ఎదురు గా, ఇండస్ట్రియల్ ఏరియా, ఇల్లం దు రోడ్, ఖమ్మం నందు నిర్వహిం చు జాబ్ మేళాకు హాజరు కావా లని, మరిన్ని వివరాలకు 9281 107531 ఫోన్ నెంబర్ నందు సం ప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నా రు..

## రెండేళ్లలో ఇచ్చిన హామీలే అమలు చేయ లేదు

### -మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్


**గోదావరిఖని, జనవరి 1 (నినాదం):**
రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ.. రైతులు, సామాన్య ప్రజలు కష్టాలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అమలు కాలేదని విమర్శించారు. 2026లో అయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అనంతరం నూతన సంవత్సరం వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఘనంగా నిర్వహించారు.జిల్లాలోని కార్మికులు, రైతులు, మహిళలు, వ్యాపారులు, విద్యార్థులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.


## మహిళా సాధికారత పూలే సావిత్రిబాయి ఘనత


**ధర్మారం , జనవరి 1 (నినాదం):**
మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో గురువారం కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి పలువురు మండల దళిత బహుజన నాయకులు హాజరయ్యారు. అనంతరం పూలే, సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బొల్లి స్వామి మాట్లాడుతూ.. పూణే, బాంబే లోని 141 బాల బాలికల కొరకు పేద ప్రజల కొరకు దళిత బహుజనుల కొరకు విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు మహిళలు విద్యను అభ్యాసించి అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారంటే ఆ ఘనత సావిత్రిబాయి పూలే సావిత్రిబాయి పూలే ఘనత అని అన్నారు. ఈ సందర్భంగా అన్నారు. దేశంలో ఎవరూ చేయని విధంగా మొదటిసారి పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఈ దంపతులు ఇద్దరికీ చెందుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కొత్తూరు గ్రామము నుండి వార్డు సభ్యులుగా గెలుపొందిన కాంపల్లి పోచయ్య, నేరువట్ల రవిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మీ పై నమ్మకంతో ఓటేసి గెలిపించిన ప్రశజలకు సేవ చెస్తు వార్డు అభి వృద్ధికి కృషి చేయాలని కోరారు. దళిత బహుజనులూ.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విజ్ఞానం వైపు జ్ఞాన సంపార్జన కొరకు పాటు పడి జాతి అభి వృద్ధి కొరకు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ తోడేటి రాజలింగయ్య గౌడ్, సుంచు మల్లేశం, మాజీ నీటి సంఘం చైర్మన్ చొప్పదండి మల్లేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నేరువట్ల రాజయ్య, నూనె వెంకట నరసయ్య ముదిరాజ్,మామిడిపల్లి సంతోష్, స్వామి, మామిడిపెల్లి వినయ్,ఎరువాట్ల మధు, వి హెచ్ పి ఎస్ మండల నాయకులు భూక్యా తిరుపతి నాయక్, లంబడి హక్కుల పోరాట సమితినాయకులు అజ్మీర రాజ్య నాయక్, రాజేశం, పాల్గొన్నారు.

## పాత్రికేయులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి


### -ప్రెస్ క్లబ్ లో నూతన సంవత్సర వేడుకలు

### -అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్



**మంథని టౌన్ జనవరి 01 (నినాదం):**
పాత్రికేయులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథనిలో మన ప్రెస్ క్లబ్ కు మంచి పేరు ఉందని క్రమశిక్షణ గల పాత్రికేయులు ఇందుకు పూర్తిగా సహకరిస్తున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. అధికారులలోను, ప్రజా ప్రతినిధుల లోను అలాగే ప్రజలలో మన డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులపై మంచి అభిప్రాయం ఉందని దానిని అలానే కాపాడుకోవాలని వారు కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా పాత్రికేయులకు స్వీట్స్ అందజేశారు. చిన్నారి ఆద్యతో అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుదారి మల్లేష్ యాదవ్ లు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మహావాది సతీష్ కుమార్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కిషన్, సంతోష్, సద్వల్ , లక్ష్మణ్, నారాయణ, సుభాన్, వాసు, స్వామి, శ్రావణ్, శ్రీనివాస్, రాజబాబు, రాజు, రవీందర్, శంకర్, అజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ


**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి -01 (నినాదం) :**
పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,జిల్లాలో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా జనవరి నెలలో విద్యార్థులు,యువత తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు.ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పిస్తామని ఆదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ఆర్.టి.ఓ కార్యాలయానికి వచ్చే ప్రజలకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన నిర్వహిస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు ప్రచారం చేస్తున్నామని,డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఓ రంగారావు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ-2 జీఎం ఆఫీసులో న్యూఇయర్ సెలబ్రేషన్స్

**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 01(నినాదం):**
సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-2 డివిజన్ పరిధిలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జీఎం ఆఫీసులో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య హాజరై కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణి చేసి ఉద్యోగులకు న్యూఇయర్ విషెస్ చెప్పారు. కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలతో నూతన ఉత్తేజంతో ఉద్యోగులు విధులు నిర్వహించాలని జీఎం అన్నారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్,ఎస్వోటూ జీఎం మాలోత్ రాముడు, ఏరియా అధికార ప్రతినిధి, ఏజీఎం(పర్సనల్) అరవింద్ రావు, డీజీఎం ఐఈడి చంద్రశేఖర్, డీజీఎం సివిల్ బాలరాజు, డీజీఎం రాంరెడ్డి, ఏరియా సెక్యూరిటీ పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు...


**సుల్తానాబాద్,జనవరి 01(నినాదం):**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురు వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసు కుంటూ, కేక్ తినిపించుకునిఆత్మీయంగా వేడుక లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,.. ప్రజలు, వాకర్స్ ఆయురారోగ్యాలు, సు ఖసంతోషాలు,మంచి భవిష్యత్తుకలగాలని ఆకాం క్షిస్తూ, భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండా లని, అలైబలైతీసుకుంటూ ఆత్మీయతను పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్ష కార్య దర్శులు ఐల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్ తో పా టు చొప్పరి సుమన్ తోపాటు ఎలగందుల మల్లే శం, సుంక వేణు, అమిరిశెట్టి రాజలింగు, నిట్టూరి శ్రీనివాస్,కొలిపాక రవీందర్,ఉల్లంగుల శ్రీనివాస్, పోడేటి వెంకటేష్ గౌడ్, పెగడ పరశురాములు, దూ దం లింగమూర్తి, రామకృష?, రాజేంద్రప్రసాద్, ము స్తఫా, కాశీం,సర్వోత్తమ్ రెడ్డి, అరపెల్లి రాజు, కామ ణి వెంకటేశం, నాగమల్ల ప్రశాంత్, బూడిద స్వామి, రాజమౌళి, దర్శనాల రామచంద్రం, సిరిపురం రమే ష్ తో పాటు వాకర్స్అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్చి 31 వరకు స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి -01(నినాదం):**
పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు దరఖాస్తు గడువు మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, 2025 -2026 సంవత్సరానికి ప్రభుత్వం అందించే పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కు దరఖాస్తులు గడువు ఉపయోగి స్తున్నట్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను డబ్ల్యూ, డబ్ల్యూ,డబ్ల్యూ, తెలంగాణ ఈ.పాస్ సి.జి.జి.గౌట్. ఇన్‌వెబ్ సైట్ లో ఫ్రెష్, రెన్యువల్ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసు కునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపా ధ్యాయులు బాధ్యత వహించాలన్నారు.

# సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం

- ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు... ప్రజలు పాటించాలి..
- పెద్ద ఎత్తున అవగాహన ప్రజలకు కల్పించాలి
- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ప్రారంభం సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్, జనవరి 1(నినాదం)**

కరీంనగర్ జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా గురువారం రవాణా శాఖ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి ఎక్సైజ్ పోలీసులు నేషనల్ హైవే తోపాటు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.నిర్లక్ష్యము జాగ్రత్తగా అతివేగము డ్రంకన్ డ్రైవ్ మొబైల్ ఫోను మాట్లాడుతూ, వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండిషన్లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ పోస్టర్లు కరపత్రాలను అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిటిసి పురుషోత్తం డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి,ఆర్టీసీ ఎక్సైజ్ ఆర్ అండ్ బి నేషనల్ హైవేస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన స్పష్టం చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా బొకేలు, పుష్పగుచ్ఛాలకన్నా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్లు అందించాలన్న తన పిలుపుకు స్పందించిన వారందరినీ కలెక్టర్ అభినందించారు. ఈ ఆలోచన సామాజిక బాధ్యతను ప్రతిబింబించడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడుతుందని తెలిపారు. సంకల్పం, సేవాభావం, సమన్వయం ఇవే మన జిల్లా పురోగతికి మూలస్తంభాలని పేర్కొంటూ, నూతన సంవత్సరం జిల్లా అభివృద్ధికి మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు.

# పాలేరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి

**పాలేరు డిసెంబర్ 01 ( నినాదం)**



పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌరవ కందాళ ఉపేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మరియు పాలేరు నియోజకవర్గ ప్రజలకు కందాళ ఉపేందర్ రెడ్డి నూతన సంవత్సర(2026) శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2026 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని,ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద,సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని.కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ. ఆశావహ దృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలని అన్నారు.కోతల, ఎగవేతల,అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వానికి,ఈ సంవత్సరమైనా భగవంతుడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరారు.పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు,దీవెనలు ఎల్లప్పుడూ అందిస్తారని ఆశిస్తూ మరోసారి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నదానం మహాదానం

## బాసర ఆర్యవైశ్య నిత్యన్నదాన 9వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 1 (నినాదం) :**




సనాతన ధర్మ పరిరక్షణకు, సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న నిజామాబాద్ ఆర్య వైశ్య యువజన సేవా సంస్థ ఆధ్వర్యంలో బాసరలోని శ్రీశ్రీ బాసర సరస్వతి ఆర్య వైశ్య నిత్యాన్న సత్రం 9వ వార్షికోత్సవం అమ్మవారి కృపతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త హాజరయ్యారు. అంతకుముందుశ్రీ బాసర జ్ఞాన సరస్వతి దేవి ఆలయమును దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త మాట్లాడుతూ అన్నదానం మహాదానం అనే సనాతన హిందూ ధర్మ సూత్రాన్ని ఆచరణలోకి తీసుకువస్తూ, ప్రతిరోజూ వేలాది భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్న ఆర్య వైశ్య సమాజ సేవలు అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సనాతన ధర్మ విలువలను సమాజంలో మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో విద్య, జ్ఞానం, వివేకం పెంపొందుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, అలాగే నిజామాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్య వైశ్య యువజన సేవా సంస్థ సభ్యుల సేవాభావం ప్రశంసనీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య నిజామాబాద్ పట్టణ సంఘ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల ప్రభాకర్ గుప్తా,, బీజేపీ జిల్లా ప్రధాన నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మఠం పవన్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ,ఆర్యవైశ్య యువజన నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు

**ఆర్మూర్, జనవరి 1 (నినాదం)**





నూతన సంవత్సర వేడుకలు, తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దంపతులు గురువారం జూబ్లీహిల్స్‌లోని ప్రసిద్ధ భక్త ఆంజనేయ స్వామి, శివాలయాన్ని దర్శించుకున్నారు. నూతన సంవత్సరం, పెళ్లి రోజు వంటి శుభ సందర్భాలను పురస్కరించుకొని, వేముల ప్రశాంత్ రెడ్డి తన సతీమణితో పాటు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్లారు. ఆలయాలలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కళ్యాణం కోరుతూ, తమ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు శ్రీ స్వామి వారిని వేడుకున్నారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. పండితులు వారికి శేషవస్త్రాన్ని కప్పి, రాబోయే కాలంలో మరింత ప్రజాసేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని దీవించారు. ఈ సందర్భంగా బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లా డుతూ, నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కుటుంబ జీవితాల్లో అభవంతుడు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. తమ వివాహ వార్షికోత్సవం నాడు దైవ దర్శనం చేసుకోవడం సంతోషంగా ఉందని, భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య అనుచరులు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# కొందరు నా ఫెయిల్యూర్ కోరుకుంటున్నారు

## రాజాసాబ్ డైరెక్టర్ మారుతి వ్యాఖ్య



సంక్రాంతి బరిలో నిలవనున్న 'ది రాజాసాబ్' ప్రచారంలో మారుతి బిజీగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ హారర్ కామెడీ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మారుతి ఒక ఆసక్తికర ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'మీరు విజయం సాధించకూడదని కొందరు కోరుకుంటున్నారు. ఈ సినిమాకు కూడా ఆదరణ రాకూడదని అనుకుంటున్నారు. వాళ్లు అలా ఎందుకు ఆలోచిస్తున్నారు' అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తున్నారని అన్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారు. పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకోవచ్చు. ఈర్ష్య, అసూయ మానవ నైజం. నేను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతోనే అలా అనుకుంటారు. నేను ఇప్పుడు చిన్న సినిమాల ఈవెంట్లకు వెళ్తున్నాను. ఒకవేళ నాకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ల భయం. వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారు కానీ.. నేను అలా ఆలోచించేవాడిని కాదు. ఈసారి కథ చెబుదామని నా దగ్గరకు వస్తే నేను పట్టించుకోనేమో.. అదే ఫెయిల్ అయితే మనల్ని చూస్తాడని వాళ్లు అనుకుంటున్నారని మారుతి అన్నారు.



# సంక్రాంతి బరిలో అనగనగా ఒక రాజు

## ఆదరించాలని కోరుతున్న... మీనాక్షి చౌదరి

'సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించే మా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం' అని కథానాయకుడు నవీన్ పొలిశెట్టి అన్నారు. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామనుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదలవుతున్న అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది' అన్నారు. 'ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరించాలని కోరుతున్నా' అంది నటి మీనాక్షి చౌదరి.

NINADAM CINEMA




# స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్`ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి.

# సైకలాజికల్ హారర్ మూవీ హనీ

నవీన్ చంద్ర, దివ్య పిళ్ళై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.



# సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా

కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడిరచనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాలో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787